ప్రో॥ యెనుముల చిరంజీవి
8985919087
8096949006
9133886993
YVR ఫామ్స్ నాటుకోళ్ళు & కౌజు పిట్టలు
హోల్‌సేల్ వ్యాపారం
ఆసిల్ నాటుకోడి పిల్లలు, కడక్‌నాథ్ గిన్నెకోడి, కౌజు పిట్టలు, టర్కి పిల్లలు అమ్మబడును.
యూనియన్ బ్యాంక్ ఎదురు, పొన్నపల్లి, చెరుకుపల్లి (మం), బాపట్ల జిల్లా.
కె.వి.పి. కాలనీ ఎదురు, లాల్‌పురం రోడ్, చుట్టుగుంట, గుంటూరు.
పవర్ గ్రిడ్ ప్రక్కన, మటన్ షాపుల దగ్గర, నున్న, విజయవాడ.
ఆర్డరుపై డోర్ డెలివరి సౌకర్యం కలదు.

ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక

లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్ రీజనల్ మేనేజర్, సెల్: 6304220819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
జె.మోహన్ జనరల్ మేనేజర్, సెల్: 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:286 మంగళవారం 9-12-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## ఆశాజనకంగా రాష్ట్ర ఆర్ధికాభివృద్ధి రేటు

- ఊహించిన అభివృద్ధివైపు పయనిస్తున్న ఏపీ
- పెట్టుబడులే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం
- గత ఏడాది ఇదే కాలానికి జీఎస్డీపీ 9.89 ఉండగా, ఇప్పుడు 10.91 శాతానికి పెరిగింది
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, డిసెంబర్ 8 (లక్ష్యం ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ధికాభివృద్ధిరేటు ఆశాజనకంగా ఉందని, ఊహించిన విధంగానే అన్నిరంగాలలో అభివృద్ధి దిశగా పయనిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సోమవారం సాయంత్రం వెలగపూడిలోని సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాజకీయాలు చేయాల్సిన సందర్భంలో చేయాలి తప్ప.. ప్రతీ రోజూ రాజకీయాలపై మాట్లాడటం సరికాదని హితవుపలికారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అనేక అంశాలు ప్రజల ముందు ఉంచాలన్న ఉద్దేశ్యంతోనే తాను ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ రెవెన్యూశాఖల ద్వారా నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకుంటున్నామని వివరించారు. 2025-26 ఆర్ధిక సంవత్సరంలోని మూడవ త్రైమాసిక ఫలితాలను పరిశీలిస్తే రాష్ట్ర ప్రగతి ఏవిధంగా ఉందనే విషయం మనకు స్పష్టం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన ఏపీ జీఎస్టీపీ వృద్ధిరేటు వివరాలు ఇలా ఉన్నాయి.

2025-26 ఆర్ధిక సంవత్సరంలో రెండో త్రైమాసికానికి నమోదైన జీఎస్డీపీ వృద్ధిరేటు- రంగాల వారీగా గణాంకాల వివరాలు :

మీడియా సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

వ్యవసాయం-అనుబంధ రంగాలు :

- ఈ త్రైమాసికంలో వ్యవసాయం-అనుబంధ రంగాల్లో జీవీఏ విలువ రూ.1,25,571 కోట్లు, పరిశ్రమల రంగం విలువ రూ.86,456 కోట్లు, సేవల రంగం విలువ రూ.1,60,075 కోట్లు.
- పరిశ్రమల రంగంలో అనూహ్య ప్రగతి వచ్చింది. 2.78 శాతం నుంచి 12.20 శాతానికి వృద్ధి పెరిగి... జాతీయ సగటును దాటింది.
- వ్యవసాయ రంగంలో 11.43 శాతం, హార్టీకల్చర్ 4.35 శాతం, ఫిషింగ్, ఆక్వాకల్చర్ రంగాల్లో 26.27 శాతం, లైవ్ స్టాక్‌లో 4.18 శాతం వృద్ధి రేటు సాధించాం.
- వరి 3.64 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రాగా... గతంతో పోలిస్తే 23.95 శాత మేర వృద్ధి వచ్చింది.
- అరటిలో అనూహ్యంగా 37.31 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. గతంతో పోలిస్తే ఇది 151.2 శాతం అధికం. మత్స్య దిగుబడి 17.30 శాతం, రొయ్యలు 27.09 శాతం మేర పెరిగింది.
- గుడ్లు 6.68 శాతం, మీట్ 7.95 శాతం పెరగ్గా... పాల దిగుబడి 3.62 శాతం తగ్గింది.

పరిశ్రమల రంగం :

- పరిశ్రమల రంగానికి వచ్చే సరికి మొత్తంగా 12.20 శాతం వృద్ధి నమోదుకాగా... ఇందులో మైనింగ్-క్వారింగ్‌లో 18.43 శాతం పెరిగింది.
- తయారీ రంగంలో రూ.41,201 కోట్ల విలువైన జీవీ నమోదు కాగా 11.66 శాతం పెరుగుదల ఉంది. నిర్మాణం రంగంలో కూడా పురోగతి వచ్చింది. 11.81 శాతం పెరుగుదలతో జీవీఏ రూ.28.625 కోట్లకు చేరింది.
- విద్యుత్ ఉత్పత్తిలో 19.12 శాతం వృద్ధి నమోదైంది. 26,837 మిలియన్ యూనిట్లకు ఉత్పత్తి చేరుకుంది. అలాగే విద్యుత్ వినియోగం కూడా 4.17 శాతం పెరిగింది.

సేవల రంగం :

- ఆతిథ్య రంగంలో రూ.25,292 కోట్ల విలువైన జీవీఏతో 8.50 శాతం వృద్ధి నమోదైంది. ఈ రంగంలో ట్రేడ్, మాల్స్, రెస్టారెంట్లలో 6.95 కోట్ల ఫుట్ ఫాల్.
- రవాణా, గిడ్డంగులు తదితర విభాగాల్లో రూ.24,927 కోట్ల జీవీఏతో 5.99 శాతం వృద్ధి. 21.55 లక్షల వాణిజ్య వాహనాల రిజిస్ట్రేషన్ జరిగాయి.
- జల రవాణా ద్వారా 52.50 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ జరిగింది. అలాగే ఈ త్రైమాసికంలోనే 14.98 లక్షల మంది విమానాల్లో ప్రయాణించారు.
- రియల్ ఎస్టేట్ రంగంలో రూ.32,951 కోట్లతో 14.31 శాతం పెరుగుదల నమోదు.
- 2014-19, 2019-24 మధ్య వృద్ధిలో వ్యత్యాసం...:
- 2014-19 మధ్య జీఎస్డీపీ వృద్ధి 13.49 శాతంగా నమోదు కాగా... 2019-24 మధ్య జీఎస్డీపీ 10.32 శాతానికి పడిపోయింది.
- మళ్లీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి ఏడాది 2024-25లో రూ.15.93 లక్షల కోట్లతో 12.02 శాతానికి జీఎస్డీపీ పెరిగింది. అదే సమయానికి జాతీయ జీడీపీ వృద్ధి 9.8 శాతంగా ఉంది.
- 2019-24 మధ్య వృద్ధి రేటు పడిపోవడంతో రూ.7 లక్షల కోట్ల జీఎస్డీపీ రాష్ట్రం నష్టపోయింది. 2014-19 వృద్ధి రేటు తర్వాత కాలంలోనూ కొనసాగి ఉంటే అదనంగా రూ.76,195 కోట్ల ఆదాయం వచ్చి ఉండేది.

## ఇండిగో సంక్షోభానికి ఆ సంస్థలోని అంతర్గత సమస్యలే కారణం

- కేంద్ర పౌర విమానయానశాఖ రామ్మోహన్ నాయుడు
- రాజ్యసభలో ఇండిగో సంక్షోభంపై రగడ సిబ్బంది రోస్టరింగ్, ప్రణాళికలో వైఫల్యమే సమస్యకు మూలమన్న రామ్మోహన్
- టికెట్ ధరలు పెంచకుండా పరిమితులు విధించినట్లు వెల్లడి



**న్యూఢిల్లీ, డిసెంబర్ 8 (లక్ష్యం ప్రతినిధి) :** దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఇండిగో సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఇది పూర్తిగా ఇండిగో సంస్థ అంతర్గత సమస్యల వల్లే తలెత్తిందని, ప్రభుత్వ నిబంధనల వల్ల కాదని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా రాజ్యసభలో ఎంపీ ప్రమోద్ తివారీ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. "ఇండిగో సంక్షోభాన్ని ప్రభుత్వం తేలిగ్గా తీసుకోవడం లేదు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాం. ఈ సమస్యకు ప్రధాన కారణం ఇండిగో సిబ్బంది రోస్టరింగ్, అంతర్గత ప్రణాళిక వ్యవస్థలో ఉన్న లోపాలే. కొత్తగా తెచ్చిన విమాన సిబ్బంది పనివేళల పరిమితి నిబంధనలతో ఎలాంటి సంబంధం లేదు" అని రామ్మోహన్ నాయుడు వివరించారు. అందరితో చర్చించిన తర్వాతే ఈ నిబంధనలు రూపొందించామని, డిసెంబర్ 3 వరకు సర్వీసులు సజావుగానే నడిచాయని గుర్తుచేశారు. ఈ సంక్షోభం కారణంగా ప్రయాణికులు ఎదుర్కొన్న తీవ్ర అసౌకర్యానికి చింతిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇదే సమయంలో, విమాన టికెట్ ధరలు అడ్డగోలుగా పెంచకుండా ప్రభుత్వం పరిమితులు విధించిందని, ధరలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని సభకు హామీ ఇచ్చారు. అయితే, మంత్రి రామ్మోహన్ నాయుడు ఇచ్చిన సమాధానంతో విపక్ష ఎంపీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యం కూడా ఉందని ఆరోపిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ గందరగోళం మధ్య సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. ప్రస్తుతం సమావేశాలు కొనసాగుతున్నాయి.

## ఖరీఫ్ సీజన్‌లో వరి కొనుగోళ్లలో కేంద్రం లక్ష్యాలను చేరుకుంటున్నాం

- ఇప్పటికే 25 రోజుల్లో 17.37 లక్షల మె.ట. కొనుగోళ్లు పూర్తి
- రోజువారీ కొనుగోల్లలో 90 వేల మెట్రిక్ టన్నులు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కి వివరించిన మంత్రి నాదెండ్ల మనోహర్



**న్యూఢిల్లీ, డిసెంబరు 8 (లక్ష్యం ప్రతినిధి) :** ఖరీఫ్ సీజన్‌లో వరి కొనుగోళ్లలో కేంద్రం లక్ష్యాలను చేరుకుంటున్నామని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి వివరించారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటన నిమిత్తం ఆయన సోమవారం ఢిల్లీలోని కేంద్ర మంత్రిని కలిసి రాష్ట్రంలోని వరి కొనుగోళ్ల పరిస్థితిపై పూర్తి నివేదికను అందజేశారు. అనంతరం ఆయన ఢిల్లీ ఏపీ భవన్‌లో మీడియా సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం మరియు సివిల్ సప్లైస్ శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ నేడు కేంద్ర ఆహారం, పౌర సరఫరాలు మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో పార్లమెంట్ భవనంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భవన్ లోని గురజాడ సమావేశ మందిరంలో విలేఖరుల సమావేశంలో రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్ 2025-26 పాడి కొనుగోలుతో ఆంధ్రప్రదేశ్‌కు 2025-26 ఖరీఫ్ సీజన్ కోసం 51 లక్షల మెట్రిక్ టన్నుల పాడి కొనుగోలు లక్ష్యాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిందని తెలిపారు. రాష్ట్ర సివిల్ సప్లైజ్ కార్పొరేషన్ 25 రోజుల్లో 17.37 లక్షల మెట్రిక్ టన్నుల పాడిని 2.69 లక్షల రైతుల నుండి కొనుగోలు చేసిందని, ప్రస్తుతం, రోజువారీ కొనుగోలు సుమారు 90,000 మెట్రిక్ టన్నుల వరకు చేరుకుందన్నారు.

## 2026 హజ్ యాత్రికుల ఏర్పాట్లపై రాష్ట్ర హజ్ కమిటీ సమావేశం



**అమరావతి, డిసెంబర్ 8 (లక్ష్యం ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ విజయవాడ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ జనాబ్ షేక్ హసన్ బాషా సలహా సూచనల మేరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గౌస్ పీర్ ఆధ్వర్యంలో ఐదవ కమిటీ సమావేశం నిర్వహించారు. 2026 హజ్ యాత్రకు వెళ్లబోయే హాజీల కోసం మరింత సౌకర్యవంతమైన ఏర్పాట్లు ఎలా చేయాలి, 2025 హజ్ సందర్భంగా హాజీలకు ఎదురైన అసౌకర్యాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు ఎలా తీసుకోవాలి, విజయవాడ ఎంబర్కేషన్ పాయింట్‌ను మరింత అభివృద్ధి చేయడం, ప్రతి హాజీకి ప్రభుత్వ సహకారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం వంటి ముఖ్య అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అదేవిధంగా విజయవాడ హజ్ హౌస్ స్థలం మరియు భవన నిర్మాణం విషయంలో కూటమి ప్రభుత్వ సహకారాన్ని సాకారం చేసుకోవడంపై కూడా సమగ్ర సమీక్ష నిర్వహించారు. సమావేశంలో గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే జనాబ్ నసీర్ అహ్మద్, హజ్ కమిటీ డైరెక్టర్లు జనాబ్ మహబూబ్ బాషా, జనాబ్ మీరా సాహెబ్, జనాబ్ మీర్జా అబీద్ హుస్సేన్, జనాబ్ యన్. బాబా ఫక్రుద్దీన్, జనాబ్ పఠాన్ ఖాదర్ ఖాన్, సాహెబా ఎస్. రేష్మా పర్వీన్, జనాబ్ షేక్ అబ్దుల్ హుస్సేన్, జనాబా సూరి మన్సూర్ అలీ, జనాబ్ సయ్యద్ షాజి సుల్తాన్ ముసవి, సాహెబా షేక్ జబీన్ పాల్గొన్నారు.

## వినియోగదార్ల రక్షణ కోసం ఏపీ రెరా పనిచేస్తుంది


### - రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, బాధ్యత నిబద్ధతతే మా లక్ష్యం



**గుంటూరు, డిసెంబర్ 8 (లక్ష్యం ప్రతినిధి) :** రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, బాధ్యత మరియు వినియోగదార్ల రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (ఎపీ రెరా) నిబద్ధతతో పనిచేస్తుందని ఎపీ రెరా ఛైర్ పర్సన్ ఆరే శివారెడ్డి తెలిపారు. సోమవారం రాయపూడిలోని సిఆర్డిఏ కార్యాలయం ఎదుట నాలుగవ బ్లాకులో ఎపి రెరా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎపీ రెరా ఛైర్ పర్సన్ ఆరే శివారెడ్డి మాట్లాడుతూ ప్రతి రియల్ ఎస్టేట్ ఏజెంట్, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లో స్థలాలు, అపార్ట్మెంట్లు లేదా భవనాల అమ్మకం, కొనుగోలు లేదా మార్కెటింగ్ వ్యాపారంలో పాల్గొనడానికి ముందు తప్పనిసరిగా ఏపీ రెరా అధికారిక వెబ్ సైట్ %ఒఒఒ.తీవతీు.ఖజూ.స్త్రశీఙ.ఱఅ% ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రాజెక్టుల నమోదు కోసం సూచించిన పత్రాలను వివరాలను అందించిన వెంటనే నిర్దేశిక కాల పరిమితిలో అనుమతి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రియల్ ఎస్టేట్ ( నియంత్రణ మరియు అభివృద్ధి) చట్టం ద్వారా ఇంటి కొనుగోలుదారులకు సురక్షితమైన, నమ్మకమైన మరియు పారదర్శకమైన స్థిరాస్తి లావాదేవీలు అందిస్తాయన్నారు. రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ రంగంలోని వ్యాపారులకు, లేఅవుట్లో స్థలాలు, అపార్ట్మెంట్లో ప్లాట్లు కొనుగోలుదారులకు రెరా అథారిటీ, అధికారులు స్నేహపూర్వక వాతావరణం లో అవసరమైన సహకారం అందిస్తుందన్నారు. స్థిరాస్తి వ్యాపారుల మోసపూరితమైన వాగ్దానాలపైన వినియోగదారులు రెరా కు ఫిర్యాదు చేస్తే విచారించి సత్వరమే పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. రియల్ ఎస్టేట్ ( నియంత్రణ మరియు అభివృద్ధి) చట్టం పై రియల్ ఎస్టేట్ రంగంలోని స్టేక్ హెూల్డర్స్ కు విస్తృత స్థాయిలో అవగాహన కోసం ఏపీ రెరా ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ప్రతినెల ఒక జిల్లాలో 2025 డిసెంబర్ పది నుంచి 13 జిల్లాలలో 2026 డిసెంబర్ వరకు నిర్వహించనున్నామని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమ తిరుపతి జిల్లా నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. స్థిరాస్తి రంగంలోని వ్యాపారులు వారి వినియోగదారులతో స్నేహపూర్వకంగా వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని, సాధ్యం కాని హామీలను ఇచ్చి మోసపూరితంగా వ్యవహరించరాదని సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశించిన కాల పరిమితి లోపే నిర్మాణాలను వినియోగదారులకు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థిరాస్తి వ్యాపారుల ప్రయోజనాల కోసం బిల్డింగ్ రూల్స్ లోను, లేఅవుట్లు ఏర్పాట్లు లోను అనేక నిబంధనలను సరళతరం చేస్తూ సమూల మార్పులు తీసుకువచ్చిందన్నారు. వినియోగదారులను మోసగించే స్థిరాస్తి వ్యాపార సంస్థలపై ఏపీ రెరా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజల జీవితకలల సౌధాన్ని పూర్తిస్థాయి నాణ్యత ప్రమాణాలతో నిర్మించి అందించాలన్న ప్రభుత్వం లక్ష్యాలకు అనుగుణంగా రెరా అధారిటీ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని. ఇటువంటి బాధ్యతను అప్పగించిన ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు. ఏపీ రెరా డైరెక్టర్ కె నాగ సుందరి మాట్లాడుతూ రాష్ట్రంలో జనవరి 2025 నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టు నమోదు కోసం 1011 దరఖాస్తులు అందగా వాటిలో 731 కి అనుమతులు మంజూరు చేశామని, మిగతావి అవసరమైన పత్రాలు కోసం సమాచారం అందించడం జరిగిదన్నారు.

## పరకామణిలో డబ్బులు కొట్టేస్తే... అది చిన్న నేరమా..?

- ఆ మాట అనడానికి అతనికి నోరెలా వచ్చింది...?
- రాజకీయ ముసుగులో నేరాలు చేస్తే కఠినంగా వ్యవహరిస్తా..!
- సీఎం చంద్రబాబు సంచలన కామెంట్స్..!



అమరావతి, డిసెంబర్ 8 (లక్ష్యం ప్రతినిధి) : తిరుమల తిరుపతి దేవస్థానంలోని పరకామణిలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని వెనకేసుకువస్తున్న వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో మీడియా సమావేశం అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ... పరకామణిలో డబ్బులు కొట్టేసిన వ్యవహారాన్ని చిన్న నేరం అని చెప్పడాన్ని ఏమనాలి..?.. దేవాలయంలో దేవుడి దగ్గర సొమ్మును చోరీ చేస్తే దానిని సమర్ధిస్తారా..? కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయంలోనే చోరీ జరిగితే అది చిన్నదని ఎలా సమర్ధిస్తారు..?.. గతంలో నాసిరకం ప్రసాదాన్ని భక్తులకు ఇచ్చినా దానిని కూడా సమర్ధిస్తారా..? కల్తీ నెయ్యి స్వామివారి ప్రసాదం తయారీకి సరఫరా చేసిన ఘటనను వెనకేసుకు వస్తారా..?.. ఇలాంటి వాటిన సమర్ధిస్తున్న వ్యక్తులు ప్రతిపక్షంలో ఉన్నారు. ఇలాంటి వారితో రాజకీయం చేయడానికి నాకు సిగ్గు అనిపిస్తోంది. సింగయ్య అనే వ్యక్తిని కారు కింద తొక్కించేసి ఆయన భార్యతోనే మాపై ఆరోపణలు చేస్తూ మీడియా సమావేశం పెట్టించారు. హైదరాబాద్ నుంచి మద్యం సేవిస్తూ వచ్చి ప్రమాదంలో మరణిస్తే.. ఆ ఘటనను కూడా హత్య కింద చిత్రీకరించే ప్రయత్నం చేశారు. ప్రతీ అంశంలోనూ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఓ దేవాలయంలో ఈవో చోరీ చేస్తే తక్షణం సస్పెండ్ చేశాం. రాజకీయ ముసుగులో నేరాలు చేసిన వ్యక్తుల పై కఠినంగా వ్యవహరిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## గుంటూరు..కడప కేంద్రాల్లోనే సీఎల్ఐఎస్సీ పరీక్షలు

### రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డా. కె.వి. శ్రీనివాసులు రెడ్డి

**అమరావతి, డిశంబరు 8 (లక్ష్యం ప్రతినిధి) :** ఈనెలలో జరగనున్న సీఎల్ఐఎస్సీ పరీక్షలు గుంటూరు, కడప కేంద్రాలలో మాత్రమే నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డా. కె.వి. శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ పరీక్షలు ఈనెల 15 నుండి 20వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల హాల్ టికెట్లు తమ కార్యాలయ వెబ్‌సైట్ www.bse.ap.gov.in లో సోమవారం నుండి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను ఈ వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరు కావలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## పరకామణిలో దొంగలను వెనకుసుకొస్తున్న జగన్

- దొంగతనం చేసిన వ్యక్తి పశ్చాతాపం పడుతుంటే.. జగన్ చిన్న తప్పని వాదించడం విడ్డూరం
- గంజాయి ఫెడ్లర్ కొండా రెడ్డిని జగన్ వెనకేసుకొని రావడం బాధాకరం
- మీడియా సమావేశం రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి

**అమరావతి, డిసెంబర్ 8 (లక్ష్యం ప్రతినిధి) :** పరకామణిలో దొంగతనం చేసిన వ్యక్తి నేడు పశ్చాతాపం పడుతుంటే.. జగన్ చిన్న తప్పని వాదించడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్



## రూ.5 వేలు చెల్లిస్తే సైకిల్ దరఖాస్తు చేసుకోండి...



## హైదరాబాద్‌లో రోడ్డుకు ట్రంప్ పేరు... బండి సంజయ్ రియాక్షన్



# ఆశాజనకంగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధి రేటు






**(మొదటిపేజీ తరువాయి )**– తలసరి ఆదాయంలో కూడా ఈ వ్యత్యాసం స్పష్టంగా కనిపించింది. 2014–2019 మధ్య 13.21 శాతం పెరగ్గా... 2019–24 మధ్య 9.8 శాతం మాత్రమే పెరిగింది.

– 2024–25 ఆర్థిక సంవత్సరంలో 11.89 శాతం మేర తలసరి ఆదాయంలో పెరుగుదల నమోదైంది.

– రాష్ట్రంలో తలసరి ఆదాయం 2018–19లో రూ.1,54,031 ఉండగా, 2023–24 నాటికి రూ.2,37,951కి మాత్రమే పెరిగింది. 2024–25 కల్లా ఇది రూ.2,66,240కి తీసుకువచ్చాం. ఇదే సమయంలో జాతీయ తలసరి ఆదాయం రూ.2,05,324గా ఉంది.

– 2014–19 మధ్య నమోదైన 13.49 శాతం వృద్ధి రేటు కొనసాగితే... సర్ణాంధ్ర–2047 లక్ష్యం నాటికి రూ.292 లక్షల కోట్ల జీఎస్డీపీ, రూ.49 లక్షల తలసరి ఆదాయం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి.

– అదే 15 శాతం వృద్ధి నమోదైతే 25 రెట్లకు జీఎస్డీపీ పెరిగి రూ.396 లక్షల కోట్ల విలువకు చేరుకుంటుంది. తలసరి ఆదాయం కూడా రూ.66 లక్షలు అవుతుందని అంచనా.

2025–26 తొలి అర్ధ సంవత్సరం ఫలితాలు :

– ప్రస్తుత ధరల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ సంవత్సరం రాష్ట్ర జీఎస్డీపీ రూ.7,58,270 కోట్లు కాగా... జీవీఏ విలువ మొదటి రూ.7,03,767 కోట్లుగా ఉంది.

– వ్యవసాయ రంగంలో 10.26 శాతం వృద్ధితో రూ.2,07,073 కోట్లుగా నమోదన జీవీఏ.

– పరిశ్రమల రంగంలో 12.05 శాతం వృద్ధితో రూ.1,79,299 కోట్లుగా నమోదన జీవీఏ.

– సేవల రంగంలో 11 శాతం వృద్ధితో రూ.3,17,396 కోట్లుగా నమోదన జీవీఏ.

– గత ఏడాది ఇదే కాలానికి జీఎస్డీపీ 9.89 ఉండగా, అది ఇప్పుడు 10.91 శాతానికి పెరిగింది. మరోవైపు ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 6 నెలలు జాతీయ జీడీపీ 8.8 శాతం నమోదైంది.

– ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం లక్ష్యంలో తొలి రెండు త్రైమాసికాలు కలిపి 41 శాతం జీఎస్డీపీ లక్ష్యాన్ని చేరుకున్నాం.

– 2025–26 ఆర్థిక సంవత్సరం లక్ష్యం:

– రానున్న రెండు త్రైమాసికాలు కలిపి జీవీఏ రూ.10,09,033 కోట్లు... జీఎస్డీపీ రూ.11,07,434 కోట్లు సాధనే లక్ష్యం.

– 2025–26 ఆర్థిక సంవత్సరంలో జీవీఏ రూ.17,12,800 కోట్లు... జీఎస్డీపీ రూ.18,65,704 కోట్లు... మొత్తంగా 17.11 శాతం వృద్ధి సాధించాలనేది లక్ష్యం.

– ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 6 నెలల కాలంలో సాధించిన జీఎస్డీపీ 44.64 శాతం, రూ.7,58,270 కోట్లు.

– ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 6 నెలల కాలంలో సాధించిన జీవీఏ 41.09 శాతం, రూ.7,03,767 కోట్లు.

– వ్యవసాయ రంగంలో 16.47 శాతం వృద్ధితో రూ.6,02,728 కోట్ల జీవీఏ లక్ష్యం... సాధించింది 34.36 శాతం... విలువ రూ.2,07,073 కోట్లు.

– పరిశ్రమల రంగంలో 17.32 శాతం వృద్ధితో రూ.3,99,358 కోట్ల జీవీఏ లక్ష్యం... సాధించింది 44.90 శాతం... విలువ రూ.1,79,299 కోట్లు.

– సేవల రంగంలో 16.12 శాతం వృద్ధితో రూ.7,10,714 కోట్ల జీవీఏ లక్ష్యం. సాధించింది 44.66 శాతం... విలువ రూ.3,17,396 కోట్లు.

# వినియోగదార్ల రక్షణ కోసం

## ఏపీ రెరా పనిచేస్తుంది

ఏపీ రెరా నూతన పాలకవర్గం ఏర్పడిన గత రెండు నెలల్లో 214 ప్రాజెక్టులు, 27 మార్కెటింగ్ ఏజెన్సీల ఎజెంట్స్ రిజిస్టర్ జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 500 చదరపు మీటర్లు , 8 యూనిట్స్ కి మించి ఉన్న అపార్ట్మెంట్స్ మరియు అన్ని లేఅవుట్ ప్రాజెక్టు లు నూరు శాతం రెరా లో కచ్చితంగా నమోదు చేసుకోవాలన్నారు. నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం అవసరమైన పత్రాలు వివరాలు అందించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి చేసిన ప్రాజెక్టులు క్లోజర్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే 115 ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేయటం జరిగిందన్నారు. ప్రాజెక్టుల పురోగతి ప్రతి మూడు నెలలకు ఒకసారి సమర్పించాలన్నారు. ఇప్పటివరకు రెరాలో నమోదు కాని ప్రాజెక్టులకు, దరఖాస్తులు షార్ట్ ఫాల్స్ ఉన్న వారికి, నిర్దేశిత కాల పరిమితిలో పూర్తి చేయని ప్రాజెక్టులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. స్థిరాస్తి వ్యాపారులపై వినియోగదారులు ఇచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం జరుగుతుందని, వారానికి రెండుసార్లు గురువారం, శుక్రవారం బెంచి నిర్వహించి సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికీ 285 ఫిర్యాదులపై ఆర్డర్స్ జారీ చేయడం జరిగిందన్నారు. రెరాలో ప్రాజెక్టుల నమోదుకు, ఫిర్యాదులు అందించేందుకు అవసరమైన సహకారం కోసం ప్రత్యేకంగా రేరా కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని చెప్పారు. సమావేశంలో ఏపీ రెరా సభ్యులు ఏ. జగన్నాథ రావు, ఎం. వెంకటరత్నం, డి. శ్రీనివాసరావు, యు.ఎస్.ఎల్.ఎన్ కామేశ్వరరావు, జె కులదీప్ పాల్గొన్నారు.

# రూ.5 వేలు చెల్లిస్తే సైకిల్

## దరఖాస్తు చేసుకోండి...

– "స్వచ్ఛాంధ్ర", "స్వర్ణాంధ్ర" పథకం ద్వారా తొలివిడతలో 5 వేల ఇ–సైకిళ్లులి

– ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

**అమరావతి, డిసెంబర్ 8 (లక్ష్యం ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణతో పాటుగా ప్రజల ఆరోగ్యం కోసం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో "స్వచ్ఛాంధ్ర", "స్వర్ణాంధ్ర" పథకాల క్రింద 5వేల ఇ–సైకిళ్లను మొదటి విడతగా అందుబాటులోకి తెస్తున్నారు. సైకిళ్ల ధర రూ.23,999 కాగా, రూ.5,000 ముందుగా చెల్లించగానే మిగతా మొత్తం బ్యాంక్ లోన్ ద్వారా సులభంగా చెల్లించవచ్చు. సైకిల్ ఉపయోగించడం ద్వారా పెట్రోల్ ఖర్చు తగ్గిపోతుంది. శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది మరియు వాయు, శబ్ద కాలుష్యం కూడా తగ్గుతుంది. లబ్ధిదారుల ఎంపిక , పంపిణీ విధానం

– ఈ సైకిళ్ల(%ూా%) కోసం దరఖాస్తులు స్థానిక గ్రామ, వార్డు సచివాలయాల్లో స్వీకరిస్తారు. అబ్బాయిలు, అమ్మాయిల కోసం వేర్వేరు సైకిళ్లు అందుబాటులో ఉంటాయి. ముఖ్యమంత్రి జనవరిలో కుప్పంలో పర్యటిస్తుండగా లబ్ధిదారులకు ప్రత్యక్షంగా సైకిళ్లు అందజేయాలని భావిస్తున్నారు. ఈ–సైకిళ్లు 40 కిలో మీటర్ల దూరాన్ని ఒక యూనిట్ విద్యుత్‌తో సులభంగా ప్రయాణించగలవు. అదనంగా, కుప్పం ప్రాంతంలో నారావారిపల్లెలో సోలార్ ప్యానల్స్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రోత్సహిస్తున్నట్లు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

## పరకామణిలో దొంగలను

# వెనకుసుకొస్తున్న జగన్

(మొదటిపేజీ తరువాయి )

రెడ్డి విమర్శించారు. తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో మాట్లాడిన ఆయన.. పరకామణిలో దొంగతనం చేసిన వ్యక్తిని జగన్ వెనకేసుకొని రావడం బాధాకరమన్నారు. పరకామణి కేసులో ఎవర్ని రక్షించడానికి జగన్ ప్రయత్నిస్తున్నాడని రాం ప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. పరకామణి చిన్న చోరీ అంటున్న జగన్.. ఆ కేసు గురించి అంతలా ఎందుకు స్పందిస్తున్నారో చెప్పాలన్నారు. గతంలో జగన్ చేసిన పాపాలు నేటికి ఆ పార్టీని వెంటాడుతున్నాయని పేర్కొన్నారు. ఆ పాపాలు నుంచి బయటపడడానికి జగన్ ఆపసోపాలు పాడుతున్నారన్నారు. పరకామణి కేసులో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందన్నారు. తప్పు చేసిన ఎవర్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. పరకామణి కేసులో పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. ఎవరిని కాపాడడానికి జగన్ ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కేసులో ఫిర్యాదు దారుడు సీఐ సతీష్ కుమార్ ఎలా చనిపోయారు అనే దానిపై విచారణ సాగుతుందన్నారు. దీనిపై త్వరలో అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. ఇవాళ నెలకోసారి సొంత మీడియా ముందుకు వచ్చి మాట్లాడ్సిన పరిస్థితికి వచ్చారన్నారు. జీవితాంతం సీఎంగా ఉంటా నా పటం ఇంట్లో పెట్టుకోండని ప్రజలకు చెప్పిన జగన్.. ఇవాళ ప్రతిపక్ష హోదా కూడా ప్రజలు ఇవ్వలేదన్నారు. ఇలాంటి వ్యక్తి కూటమి ప్రభుత్వం చేస్తోన్న మంచి పనులను విమర్శించడం సిగ్గు చేటని మండిపడ్డారు.

**గంజాయి సరఫరా దారులను జగన్ వెనుకేసుకొని రావడం బాధకరం**

"కూటమి ప్రభుత్వంలో యువత భవిత కోసం ఈగల్ అనే టాస్క్ ఫోర్స్ వ్యవస్థను తీసుకొచ్చాం. జగన్ హయంలో పదేళ్ల చిన్న పిల్లోడు నుంచి ముసలి వారు వరకు డ్రగ్స్, గంజాయికి బానిసలయ్యారు. విశాఖపట్నానికి చెందిన గంజాయి సరఫరా దారుడు పులగాం కొండారెడ్డిని ఇవాళ జగన్ వెనకేసుకొని వస్తున్నాడు. కొండా రెడ్డి ఇంజినీరింగ్ విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి సరఫరా చేస్తుంటాడు. చిన్న పిల్లలకు డ్రగ్స్ సరఫరా చేసిన వాళ్లు కూడా జగన్ దృష్టిలో అమాయకులు. సొంత బాబాయిని చంపిన వ్యక్తులను జగన్ వెనుకేసుకొని వచ్చారు. గత వైసీపీ నాయకులు లిక్కర్, శాండ్, డ్రగ్స్, ల్యాండ్ మాఫీయాకు పాల్పడ్డారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రౌడీ షీటర్లు, డ్రగ్స్ సరఫరా దారులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై ఉక్కుపాదం మోపుతోందన్నారు. లిక్కర్ స్కాంలో ముఖ్యపాత్ర జగన్మోహన్ రెడ్డిదని ఆరోపించారు. ఈ కేసులో రాజ్ కసిరెడ్డి, చెవిరెడ్డి లాంటి చాలా మంది అరెస్టయ్యారన్నారు. ఈ కేసులో ఎంతటి వారు ఉన్నా వదిలే ప్రసక్తే లేదన్నారు. బ్రాండ్ సీబీఎన్ నినాదంతో పరిశ్రమలు క్యూ కడుతున్నాయి

"జగన్ ఐదేళ్ల పాలనలో పరిశ్రమలు పారిపోయాయి. రాష్ట్రం బ్రాండ్ ఇమేజ్ పోయింది. బ్రాండ్ సీబీఎన్ నినాదంతో రాష్ట్రానికి ఇవాళ పెట్టుబడులు క్యూ కడుతున్నాయి. 2047 విజన్ లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. భారతదేశంతో పాటు ప్రపంచం మొత్తం ఇవాళ మన రాష్ట్రం వైపు చూస్తోంది. మొన్న విశాఖ సీఐఐ సదస్సే ఇందుకు మచ్చుతునక. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ పనితీరుతో పెట్టుబడుల పరంపర కొనసాగుతుంది. కర్నూల్ సిటీ డ్రోన్ సిటీగా అభివృద్ధి జరుగుతుంది. కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు



అవుతుంది. కడప స్టీల్ ప్లాంట్ కలలను సాకారం చేస్తున్నాం.. అతి త్వరలోనే నిర్మిస్తాం. కొప్పర్తి సెజ్ రూ.1000–1500 కోట్లతో ఆధునికరించాం. ఓర్వకల్లు సెజ్ లో రిలయన్స్ వారు పెట్టుబడులు పెట్టారు. వైసీపీ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ నాశనం చేస్తే.. కూటమి ప్రభుత్వం సరి చేస్తోంది. రాజకీయ ప్రమేయం లేకుండా విద్య వ్యవస్థలను సమూల మార్పులు తీసుకొస్తున్నాం. స్కూల్ యూనిఫాం నుంచి బ్యాగ్స్, భోజనం నాణ్యమైనవి ఇస్తున్నాం. జగన్ నిర్వాకంతో రాయలసీమలో చాలా మంది రైతులు నష్ట పోయారు. పోలవరం 70 శాతం పూర్తి చేశాం. అమరావతిలో ఇవాళ అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. అమరావతి బ్రాండ్ నిలబెట్టి ప్రపంచ స్థాయి నగరంగా కూటమి ప్రభుత్వం తీర్చిదిద్దుతోంది." సంక్షేమ ఫలాలు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి కూటమి అందిస్తోందని గుర్తు చేశారు.

## ఖరీఫ్ సీజన్‌లో వరి కొనుగోళ్లలో

# కేంద్రం లక్ష్యాలను చేరుకుంటున్నాం

(మొదటిపేజీ తరువాయి )

ఖరీఫ్ 2025–26 %–% పాడి కొనుగోలు వివరాలు :

కొనుగోలైన పాడి: 17,37,517 మెట్రిక్ టన్నులు , రైతుల సంఖ్య: 2,69,315, కొనుగోలుకు విలువ: రూ. 4119.89 కోట్లు, సహాయపడిన రైతుల సంఖ్య: 2,52,515 నమోదైందన్నారు.

కస్టమ్ మిల్డ్ రైస్ – సీ.ఎం.ఆర్‌డెలివరీ :

రాష్ట్రం గత 15 రోజులలో 96,000 మెట్రిక్ టన్నుల 10% బ్రోకెన్ రైస్‌ను విజయవంతంగా అందించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని రైస్ మిల్స్ పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ మాత్రమే దేశంలో సమయానికి సీఎంఆర్ పంపిణీని పూర్తి చేసే రాష్ట్రంగా నిలిచినందుకు, కేంద్ర మంత్రి అభినందించారని తెలిపారు. 10% బ్రోకెన్ రైస్ సీఎంఆర్ పథకాన్ని అమలు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర మంత్రి అభినందనలు తెలిపారని మంత్రి పేర్కొన్నారు. నిరంతర సీఎంఆర్ డెలివరీకి నిల్వ స్థలాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్. సి. ఐ) నుండి అదనపు గోడౌన్లు ఏర్పాటు చేయడానికి కేంద్ర మంత్రి సుముఖత వ్యక్తం చేశారన్నారు.

రాగి మరియు గోధుమ పంపిణీ :

జనవరి 2026 నుండి ఆంధ్రప్రదేశ్‌కు గోధుమలు మరియు అదనపు రాగి కేటాయించేందుకు కేంద్ర మంత్రి సుముఖత వ్యక్తం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రం 2025 ఆగస్టు నుండి ఉత్తరాంధ్ర జిల్లాల్లో రాగి పంపిణీని ప్రారంభించిందని, మరియు ఈ రోజు 16,000 మెట్రిక్ టన్నులు రాగి పంపిణీ చేయబడిందని తెలిపారు. ్యరీఆర్ కోడ్–ఆధారిత ట్రాకింగ్ సిస్టం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మధ్యాహ్న భోజన పథకం లో క్యుఆర్ కోడ్ ఆధారిత బ్యాగ్ ట్రాకింగ్ సిస్టమ్‌ను దేశంలో మొదటి సారి అమలు చేసిందని వెల్లడించారు. ఈ విజయవంతమైన ప్రణాళికను దృష్టిలో ఉంచుకొని, కేంద్ర ప్రభుత్వం జనవరి 2026 నుండి దేశవ్యాప్తంగా సీఎంఆర్ డెలివరీ కోసం ఈ పద్ధతిని ప్రారంభించేందుకు యోచిస్తోందని స్పష్టం చేశారు.

పాడి నిల్వ కోసం స్టీల్ సైలోలు నిర్మాణం:

రాష్ట్రంలో పాడి నిల్వ కోసం ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో స్టీల్ సైలోలు నిర్మించడానికి కేంద్రం అంగీకరించిందని వ్యాఖ్యానించారు.

ఈ సైలోలు నిల్వ నష్టం తగ్గించడంలో సహాయపడతాయని మరియు ధాన్య నాణ్యతను మెరుగుపరుస్తాయని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.





పీ.డి.ఎస్ వ్యవస్థకు గోడౌన్ నిర్మాణం:

పౌర సరఫరాల వ్యవస్థ (పి. డి. ఎస్) కింద రాష్ట్రంలో గోడౌన్‌ల నిర్మాణానికి కేంద్రం సహాయం అందించనుందని మనోహర్ తెలిపారు.

# హైదరాబాద్‌లో రోడ్డుకు ట్రంప్ పేరు...

# బండి సంజయ్ రియాక్షన్

(మొదటిపేజీ తరువాయి )

**– అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం పక్కన ఉన్న కీలక రహదారికి "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా నామకరణం**

**– హైదరాబాద్ పేరును భాగ్యనగరంగా మార్చాలన్న బండి సంజయ్**

**ట్రెండింగ్ లో ఉన్న వారి పేర్లు పెడుతున్నారని విమర్శ**

**హైదరాబాద్, డిసెంబర్ 8 (లక్ష్యం ప్రతినిధి) :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఓ ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని సంచలన ప్రతిపాదన చేశారు. సోమవారం జరిగిన "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్"కు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకురావడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నగరంలోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం పక్కన ఉన్న కీలక రహదారికి "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా నామకరణం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. హైదరాబాద్‌ను టెక్ హబ్‌గా నిలపడంలో కీలకపాత్ర పోషించిన అంతర్జాతీయ సంస్థలు, వ్యాపారవేత్తలను గౌరవించేందుకు ప్రభుత్వం మరికొన్ని పేర్లను కూడా పరిశీలిస్తోంది. ఇందులో భాగంగా ఓ ప్రధాన మార్గానికి 'గూగుల్ స్ట్రీట్' అని, మరికొన్నింటికి 'మైక్రోసాఫ్ట్ రోడ్', 'విప్రో జంక్షన్' అని పేర్లు పెట్టే యోచనలో ఉంది. ఇప్పటికే రావిర్యాల వద్ద నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డును కలుపుతున్న 100 మీటర్ల గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు పద్మభూషణ్ రతన్ టాటా పేరు పెట్టాలని నిర్ణయించగా, అక్కడి ఇంటర్‌ఛేంజ్‌కు 'టాటా ఇంటర్‌ఛేంజ్' అని నామకరణం చేశారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన వ్యక్తులు, సంస్థల పేర్లను రోడ్లకు పెట్టడం వల్ల వారికి గౌరవం ఇచ్చినట్లు అవుతుందని, అదే సమయంలో నగరానికి అంతర్జాతీయంగా మరింత గుర్తింపు లభిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అయితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. పేర్లు మార్చాలనే ఆసక్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే, ముందుగా హైదరాబాద్ పేరును 'భాగ్యనగర్'గా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. "ట్రెండింగ్‌లో ఉన్నవారి పేర్లను రేవంత్ రెడ్డి పెడుతున్నారు" అని ఎక్స్ వేదికగా విమర్శించారు. నిజమైన ప్రజా సమస్యలపై మహాధర్నాతో పోరాడుతున్న ఏకైక పార్టీ బీజేపీ అని ఆయన పేర్కొన్నారు. ఈ పేర్ల మార్పు ప్రతిపాదన ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

## మాత సేవా సంస్థకు కె ఎస్ ఆర్ నేతాజీ మిత్రమండలి ఎల్ఈడి టీవీ బహుకరణ





**యడ్లపాడు డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్**

మండలం లోని చెంఘిస్ ఖాన్ పేట గ్రామంలో ఉన్న మాత సేవా సంస్థ నకు కె ఎస్ ఆర్ నేతాజీ మిత్రమండలి శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ చేతుల మీదగా ఎల్ఈడి టీవీని బహుకరించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ తోటి వారికి సహాయం చేయడం అనే ఆలోచన కలగటమే చాలాసంతోషించదగ్గ విషయమని అన్నారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో ఎంత సంపాదించాం, ఎన్ని బిల్డింగులు కట్టాం, ఎంత ఆస్తులు కూడా పెట్టాం అనేటువంటి పరిస్థితిలో ఉన్నాం. మరి ఇటువంటి పరిస్థితుల్లో కూడా తనకుఉన్నదాంట్లోనే సాటివారికి సహాయపడాలని మాత సేవా సంస్థను స్థాపించి ఈ గ్రామంలోఉన్నటువంటి పేదలు, అవసరం ఉన్నటువంటి వారి అందరికీ ఈ సంస్థ ద్వారా ఉదయం సాయంత్రం ఆహారం అందించడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ విషయంలో కటకంశెట్టి శివరామకృష్ణ ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. వారు భవిష్యత్ లో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి భగవంతుడు వారికి ఆశీస్సులు అందించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. అలాగే ఇటువంటి సేవా సంస్థల అవసరాలు తెలుసుకుని వారికి సహాయం చేసే మంచిగుణవంతులు మరి కొందరు ఉంటారు. అలాంటి వ్యక్తి కొమ్మాలపాటి శ్రీనివాసరావు, వారి మిత్రబృందం విద్యా వైద్య రంగానికిపర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిచ్చే కొమ్మాలపాటి శ్రీనివాసరావు కే ఎస్ ర్ నేతాజీమిత్రమండలి ని స్థాపించి నిరుపేదలకు, విద్యార్థులకు ఎనలేనిసేవలందిస్తున్నారని అన్నారు. శ్రీనివాస రావు మొదటి నుండి కూడా వ్యాపారం కన్నా సేవ అంటేనే ఎక్కువ ఇష్టం ఎవరికీ ఏ ఇబ్బంది వచ్చినా వారిని ఆదుకొని వారి ఎదుగుదలను చూసి సంతోషించే వ్యక్తి శ్రీనివాసరావు అని అన్నారు. తనకున్న దాంట్లో కొంత సేవ కోసం ఖర్చు చేయాలని అందులో భాగంగా విద్యార్థులు వారి ఉన్నత విద్య కొరకు స్కాలర్షిప్లు ఇవ్వడం, ల్యాప్టాప్లు ఇవ్వడం ఇలా వారి అవసరాలు తెలుసుకొని వారికి సహాయపడే గొప్ప గుణమున్న మనిషి ఆయన అని అన్నారు. అలాంటి వ్యక్తి వారి మిత్ర బృందం ఈరోజు ఈ ఆశ్రమానికి ఇక్కడ ఉంటున్న ప్రజల వినోదం కోసం సుమారు 50 వేల రూపాయల విలువచేసే ఎల్ఈడి టీవీ బహుకరించటం చాలాసంతోషించదగ్గ విషయం అని అన్నారు. వారిపైన వారి మిత్ర బృందం పైన భగవంతుని ఆశీస్సులుఎల్లప్పుడూ ఉండాలని మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని నేను కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇనాదుల ఆంజనేయులు, మిర్చి యార్డు మాజీ డైరెక్టర్ మన్నవ వెంకటేశ్వర్లు,యలమంచిలి వేణు, ధూళిపాళ్ల నాగేశ్వరరావు , పిట్టల నారాయణ, తులం సుబ్బారావు, శనగల శివయ్య తదితరులున్నారు

# మంగళగిరిలో ఉచిత ఫిజియోథెరపీ శిబిరం - ప్రజల నుంచి విశేష స్పందన



**మంగళగిరి డిసెంబర్ 08 ( లక్ష్యం న్యూస్)**

మంగళగిరి పట్టణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత ఫిజియోథెరపీ శిబిరానికి ప్రజలు భారీగా హాజరై వైద్య సేవలను పొందారు. స్థానిక వైద్య సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో డాక్టర్ ఏసాజ్ అహమ్మద్ షైక్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించగా, ఉదయం నుంచే ప్రజలు వరుసగా వచ్చి నమోదు చేసుకున్నారు. శిబిరానికి ముఖ్య అతిథిగా అమరావతి ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు పాల్గొన్నారు. శిబిరంలో అందిస్తున్న సేవలను పరిశీలించి వైద్య బృందాన్ని అభినందించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండాలని, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. అనంతరం శిబిరంలో సేవలందించిన డాక్టర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏసాజ్ అహమ్మద్ షైక్ మాట్లాడుతూ, కండరాల నొప్పులు, నరాల సమస్యలు, శరీర ధరువు సంబంధిత ఇబ్బందులు పెరుగుతున్న నేపథ్యంలో ఫిజియోథెరపీ కీలక చికిత్సా విధానమని చెప్పారు. ప్రజలకు సరైన అవగాహనతో పాటు నిపుణుల పర్యవేక్షణలో ఫిజియోథెరపీ చికిత్సను అందించేందుకు ఈ శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. అవసరమైతే భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు....శిబిరంలో మొత్తం 250 మందికి పైగా వివిధ వైద్య సమస్యలపై నిపుణుల సలహాలు, ఫిజియోథెరపీ చికిత్సలు అందించగా, ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. శిబిరం నిర్వహణలో వైద్య సిబ్బంది, వాలంటీర్లు చురుకుగా వ్యవహరించారు...ఈ కార్యక్రమంలో డాక్టర్ శర్మ, డాక్టర్ రీనా, డాక్టర్ సుస్మిత, డాక్టర్ ఆయేషా, డాక్టర్ హేమ సుందర్, ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు షేక్ అలీ, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ తో వాగ్వాదం...

**మచిలీపట్నం డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్**

మచిలీపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమంలో సోమవారం బంటుమిల్లి మండలం జయపురం గ్రామానికి చెందిన సబ్బిశెట్టి పద్మావతి ,సబ్బిశెట్టి వెంకట మదన్ కుమార్ లు జిల్లా కలెక్టర్ కు తమ సమస్యపై ఫిర్యాదు చేయడానికి వచ్చారు. అయితే బాధితుల చెరువు సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చిన మదన్ కుమార్ తన దుడుకుతనంతో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో వాగ్వాదానికి దిగారు. తన పొలం సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆవేశంతో అరుస్తూ ఊగిపోయాడు. అధికారులు చెప్పిన వినకుండా వాగ్వాదం కు దిగడం ఒక్కసారిగా అక్కడున్న అధికారులను ఆశ్చర్యానికి గురి చేసింది. మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ తో వాగ్వాదం చేస్తూ విధులకు ఆటంకం కలిగించాడు. నిమిషాల ప్రకారం సమస్యను పరిష్కరించాలని బాధితుడు చెప్పడం తీవ్ర విమర్శలకు గురైంది. కలెక్టర్ విధులకు ఆటంకం కలిగించిన పోలీసులు అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు అని తెలుస్తోంది. దీనిని ఆసరాగా తీసుకొని మీకోసం కార్యక్రమం కు వచ్చే మరి కొంతమంది అధికారులతో ఘర్షణకు దిగే అవకాశం కూడా లేకపోలేదు.

# కొల్లిపర పోలీస్ స్టేషన్ నందు రౌడీ షీటర్ల కౌన్సిలింగ్ : ఎస్సై ఎన్ సి ప్రసాద్



**కొల్లిపర డిసెంబర్ 08 (లక్ష్యం న్యూస్)**

మండల కేంద్రంలో ఎస్ఐ ఎన్ సి ప్రసాద్ ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు పోలీస్ స్టేషన్ నందు రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇవ్వబడుతుంది, మీరు ప్రతి విషయంలోనూ తగాదా, కొట్లాట, మద్యం సేవించడం, ఇతరులను దూషించటం, మీరు అసాంఘిక కార్యక్రమాలు పాల్పడిన యెడల మీ మీద తీవ్రమైన చర్యలు తీసుకొనుటకు వెనకాడము. ముఖ్యంగా సమాజంలో నేరవృత్తిని వదిలేసి మీరు మీ కుటుంబాలను చక్కగా చూసుకుంటూ మంచి స్థాయిలో ఎదగాలని, మీరు కూడా ఆరోగ్యంగా ఉండి మీ కుటుంబాలను కూడా బాగా చూసుకోవాలని, సమాజంలో కలిసిమెలిసి ఉండాలని సూచనలు చేశారు. 15 సంవత్సరాల వరకు మీ మీద ఎటువంటి కంప్లైంట్ లేకుండా చూసుకుంటే రౌడీ షీట్ తీసివేయడం జరుగుతున్నది, అది కూడా గుంటూరు జిల్లా ఎస్పీ నుండి డిఎస్పీ సూచనల మేరకు నేరవృత్తిని వదిలేసినందుకు మీద రౌడీ షీట్ తీసివేయడం జరుగుతున్నది అని సిఫార్సు వచ్చిన మేరకు రౌడీషీట్ ఎత్తివేయడం జరిగినది అని తెలియపరుస్తాం.

# కోటి సంతకాల యాప్ ఆవిష్కరణ





**చీరాల డిసెంబర్ 8 (లక్ష్యం న్యూస్)**

వైయస్సార్సీపి కి చెందిన కోటి సంతకాల ఆన్లైన్ యాప్ ను సోమవారం పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు ఆవిష్కరించారు. స్థానిక రామకృష్ణాపురం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనధికార కూరగాయల మార్కెట్ పై కొరడాకు కమిషనర్ ఆదేశం

**గుంటూరు డిసెంబర్ 8 (లక్ష్యం న్యూస్)**

బుడంపాడు బైపాస్ రోడ్డు వద్ద అనధికారికంగా, అక్రమంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న కూరగాయల హోల్సేల్ మార్కెట్ కు కళ్లెం వేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు .సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అదనపు కమిషనర్ ఓబులేసు, తదితరులతో కలిసి ప్రజా ఫిర్యాదులు స్వీకరించారు. నగర నలుమూలల నుండి బాధితులు విచ్చేసి ,తమ, తమ సమస్యలను కమిషనర్ కు విన్నవించారు. పరిష్కరించాలని అభ్యర్థించారు. అలాగే కొల్లి శారద హోల్సేల్ కూరగాయల మార్కెట్ నూతన లీజుదారులు కమిషనర్ కు ఫిర్యాదు అందించారు. కొల్లి శారద మార్కెట్లో గతంలో చేసిన పాత లీజుదారులుబుడంపాడు బైపాస్ రోడ్డు వద్ద మరోసారి, అనధికారికంగా కూరగాయల మార్కెట్ పెట్టి తమకు తీరని ఆర్థిక నష్టం కలగజేస్తున్నారని చెప్పారు. గతంలో కూడా ఫిర్యాదు చేసిన, చర్యలు తీసుకోలేదని వారు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. అనధికార మార్కెట్ వ్యాపారదారులు, రైతులను తమ వద్దకు రప్పించుకొని సరుకు కొనుగోలు, విక్రయాలు సాగిస్తున్నారని, దాంతో తమకు వ్యాపారం కరువై, కూరగాయలు నిలిచిపోయి,కుళ్లిపోయి ఆర్థికంగా నష్టాల పాలవుతున్నామని కమిషనర్ ముందు వాపోయారు. అందుకు స్పందించిన కమిషనర్, అనధికార కూరగాయల





మార్కెట్ పై తీసుకున్న యాక్షన్ ను, నగర అదనపు కమిషనర్ ఓబులేసును, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. నోటీసులు ఇచ్చిన వారు స్పందించడం లేదన్న అధికారుల వివరణపై కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వారం రోజుల్లోఅన్ని విధాలా నోటీసులు పంపి, బైపాస్ రోడ్డు మార్కెట్ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే అనధికార మార్కెట్ వద్ద, ఇతర వాహన రాకపోకలకు అంతరాయం కల్పిస్తూకూరగాయలలారీలు నిలిపి వ్యాపారాలను సాగించడాన్ని సహించరాదన్నారు. యుద్ధప్రాతిపాదికన టౌన్ ప్లానింగ్ అధికారులు తమ బృందంతో వెళ్లి నిలువరించాలని కమిషనర్ ఆదేశించారు. వారం రోజుల్లో అనధికార మార్కెట్ ను నియంత్రించి కొల్లి శారద హోల్ సేల్ మార్కెట్ నూతన లీజుదారులకు నష్టం లేకుండా న్యాయం చేస్తామని కమిషనర్ శ్రీనివాసులు,కొల్లి శారద మార్కెట్ నూతన లీజుదారులకు అభయమిచ్చారు. దాంతో నూతన లీజుదారులు కొంత ఊరట చెందారు .వారం రోజుల్లో అనధికార మార్కెట్ ను ఎత్తివేయించి ,తమకు, కార్పొరేషన్ ఖజానాకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని, లక్షలాది రూపాయలు వేలంపాటలో పెట్టి, దుకాణాలు దక్కించుకున్న తమకువ్యాపారం సజావుగా సాగేలా, సత్వరమే న్యాయంచేయాలని వారు కమిషనర్ పులి శ్రీనివాసులు అభ్యర్థించారు.

# అవినీతికి కేరాఫ్ అడ్రస్ గోపిరెడ్డి....

- మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి మానసిక వికలాంగుడు
- మాజీ ఎమ్మెల్యే బ్రతుకంతా అవినీతిమయం
- ప్రభుత్వ ఆసుపత్రి ప్రతిష్టను దెబ్బతీసేలా మాజీ ఎమ్మెల్యే కుట్ర చేశాడు
- సమగ్ర దర్యాప్తు చేసి కుట్ర కోణాన్ని చేదిస్తాం
- వైసిపి ఎప్పటికీ అధికారంలోకి రాదు
- కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉన్నాయి



**నరసరావుపేట డిసెంబర్ 08 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. గోపిరెడ్డిని మానసిక రోగి మరియు మానసిక వికలాంగుడిగా అభివర్ణించిన అరవింద బాబు, అతనిపై అవినీతి ఆరోపణలు గుప్పించారు. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన సర్జికల్ బ్లేడు సంఘటనను కుట్రగా పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రి పిపి యూనిట్‌లో ఒక మహిళకు సర్జరీ చేసిన సమయంలో తొడలో సర్జికల్ బ్లేడు మిగిలిపోయినట్లు ఆరోపణలు రావడంతో డాక్టర్ మరియు సహాయకుడిని సస్పెండ్ చేశారు. ఈ సంఘటనపై మాట్లాడుతూ అరవింద బాబు "ఇందులో కుట్ర కోణం దాగి ఉంది. ఆ మహిళ భర్త గత వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్‌గా పనిచేశారు.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కావాలని హాస్పిటల్‌పై అభియోగాలు మోపటానికి ఆమెను అడ్డం పెట్టుకుని నిందలు మోపారని ఆరోపించారు. ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చారు. తనపై గోపిరెడ్డి చేసిన అవినీతి ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే అరవింద బాబు, "నేను రాజకీయాల్లోకి సేవ చేయడానికి వచ్చాను, ఆస్తులు సంపాదించుకోవటానికి కాదు" అని అన్నారు. గోపిరెడ్డి గత ప్రభుత్వ హయాంలో కరోనా కాలంలో ఇంజక్షన్లను అక్రమంగా అమ్మి 60 కోట్లు సంపాదించాడని ఆరోపించారు. అంతేకాకుండా జనరిక్ మెడికల్ షాపుల నుంచి డబ్బులు వసూలు చేయడం, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పేషెంట్లను తన సొంత హాస్పిటల్‌కు తరలించి కోట్లు సంపాదించడం వంటి ఆరోపణలు చేశారు. "కూటమి ప్రభుత్వంలో అటువంటి దుర్మార్గపు పనులు లేవు" అని స్పష్టం చేశారు. గోపిరెడ్డి గురించి మరిన్ని వివరాలు పేర్కొంటూ గత ఎన్నికల సమయంలో వైసీపీలోనే మూడంతులు నాయకులు, కార్యకర్తలు గోపిరెడ్డికి టికెట్ ఇవ్వవద్దని జగన్మోహన్ రెడ్డికి మొరపెట్టుకున్నారు. అధికారం పోయినా అతని బుద్ధి మారలేదు అని అన్నారు. శానిటేషన్ విషయంలో మాట్లాడుతూ "ప్రతిరోజు శానిటేషన్ పనులను సమీక్షిస్తూ, సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నాం. నరసరావుపేట మున్సిపాలిటీ శుభ్రంగా ఉంది అని చెప్పారు. కోడెల ప్రసాద్ రావు స్టేడియాన్ని పరిశుభ్రంగా చేశామని, వాష్ రూములు కట్టించామని, క్రీడాకారులు ఆనందంగా ఉన్నారని తెలిపారు. "వైసీపీ ఎప్పటికీ అధికారం చేపట్టదు, నరసరావుపేటలో గోపిరెడ్డి ఎప్పటికీ ఎమ్మెల్యే కాలేడు" అని ధీమాగా చెప్పారు. ఈ సమావేశంలో నాయకుడు గూడూరు శేఖర్, రామకృష్ణ లు మాట్లాడుతూ గోపిరెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "గోపిరెడ్డి అవినీతి గురించి మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది. మా ఎమ్మెల్యే అవినీతి చేశాడని చెప్తుంటే ప్రజలు నవ్వుతున్నారు" అని అన్నారు. స్కానింగ్ వ్యవహారం గురించి మాట్లాడుతూ "ప్రభుత్వ ఆసుపత్రిలో లేని స్కానింగ్‌లను బయటికి పంపడం సాధారణం. మా ప్రభుత్వంలో డెలివరీలు నెలకు 400 వరకు పెరిగాయి" అని చెప్పారు. గోపిరెడ్డి అవినీతి చిట్టాను విప్పుతూ "హాస్పిటల్ ముందు నాగేశ్వరావు అనే వ్యక్తిని పెట్టుకుని నెలకు 2 లక్షలు వసూలు చేశాడు. స్కానింగ్‌లను అశ్విని స్కాన్ సెంటర్‌కు పంపించి నెలకు 5 లక్షలు సంపాదించాడు. కరోనా సమయంలో బ్లీచింగ్ పౌడర్ బిల్లులతో 30 లక్షలు దోచుకున్నాడు" అని ఆరోపించారు. గర్భిణీలను తన అనుచరుడు శేషిరెడ్డి హాస్పిటల్‌కు తరలించడం, ప్రభుత్వ పరికరాలను సొంత హాస్పిటల్‌కు తీసుకెళ్లడం వంటి ఆరోపణలు చేశారు."గోపిరెడ్డి 2000 కోట్లు సంపాదించాడు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ గోపిరెడ్డి" అని వ్యాఖ్యానించారు. సమయం వచ్చినప్పుడు మరిన్ని వివరాలు బయటపెడతామని, నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో వచ్చే అర్జీలపై అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి: కలెక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల డిసెంబర్ 8 (లక్ష్యం న్యూస్)**

ప్రజా సమస్యల పరిష్కారం కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజల సమస్యల పరిష్కార అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి వాటికి పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. ప్రజా సమస్యల అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు ఆన్లైన్లో పంపించినప్పటికీ వాటిని కొంతమంది అధికారులు చూడటం లేదని, అట్లు చూడని వారిపై చర్యలు తీసుకోబడతాయని ఆయన అన్నారు. జిల్లా, మండలం, కార్యాలయ లవారీగా ప్రజా సమస్యల అర్జీల పై ఆయన ఆరా తీశారు. మార్టూరు మండలంలో ఎక్కువగా అర్జీలు రావటానికి గల కారణాలపై ఆయన ఆరా తీశారు. అర్జీలను ఫ్రీ ఆడిట్ చేయుటలో కొన్ని మండలాల పనితీరు సరిగా లేదని, వాటికి సంబంధించిన జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ముఖ్య ప్రముఖుల నుండి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో





నాణ్యమైన చక్కని ఎండార్స్మెంట్ ద్వారా అర్జీదారునికి అందజేయాలని, అర్జీల ఆడిటింగ్ విషయంలో అర్జీదారునికి అవగాహన కల్పించే విధంగా, అదే సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలపై, కార్యాలయాల పనితీరుపై ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేక అంశాలు జోడిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయంలో అధికారులు జాగ్రత్త వహించాలని, అధికారులు వారి శాఖ నిర్వహించే పనులపై సమగ్ర సమాచారాన్ని కలిగి ఉండాలని, ప్రభుత్వం అడిగే ప్రశ్నలకు స్పందించని అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేసి అన్ని విషయాలలో జిల్లాను మూడో స్థానంలో, అంతకంటే పై స్థాయిలో ఉంచే విధంగా పనిచేయాలని, అట్లు జరిగన పక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోబడునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, పిడి డిఆర్డిఏ లవన్న, జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వర్కర్స్ సమస్యలపై మీకో సం లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించిన నాయకులు

**మచిలీపట్నం డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్**

మచిలీపట్నం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి ఈరోజు మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఆప్కాస్ వర్కర్స్ సమస్యలపై కృష్ణాజిల్లా కలెక్టర్ గారి కలిసి గత కొంతకాలంగా మచిలీపట్నం ఆప్కాస్ వర్కర్లకు నెలనెలా జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని అక్టోబర్ నవంబర్ నెల డిసెంబర్ నెలలో ఇచ్చారని అది కూడా కొంతమందికి మాత్రమే అందిందని ఇలా కొంతకాలంగా వర్కర్స్ కు సరైన సమయానికి జీతాలు అందించటంలో జాప్యం జరుగుతుందనీ ఇప్పటికైనా తమ జోక్యం చేసుకొని వర్కర్స్కు నెల నెల జీతాలు ఇచ్చేలా చేయాలని ఇతర సమస్యలపై వినతి పత్రాన్ని అందించడం జరిగింది ఈ ఒక కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రామారావు సిపిఐ






పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఓడుగు చైతన్య కుమార్ అధ్యక్షులు తాటిపర్తి రామకృష్ణ మున్సిపల్ వర్కర్స్ కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావు కర్నాటి అర్జునరావు యర్రంశెట్టి శ్రీమన్నారాయణ గుర్రం దుర్గారావు శ్రీరంశెట్టి వెంకటేశ్వరరావు వజీర్ శివ వెంకటేశ్వరరావు విజయ ఇతరులు పాల్గొన్నారు.

# అవనిగడ్డ మరియు దివిసీమ ప్రాంత ప్రయాణికులకు ఏపీఎస్ఆర్టీసీ అవనిగడ్డ వారి శుభవార్త!

**అవనిగడ్డ డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్**



నాగాయలంక నుండి అవనిగడ్డ మరియు పామర్రు మీదుగా బీహెచ్ఈఎల్ నకు నడుపుబడుచున్న ఇంద్ర సర్వీసు నకు బస్సు చార్జీ ఈరోజు అనగా 8/12/2025 నుండి 30/12/2025 వరకు తగ్గించటమైనది. అనగా ప్రస్తుత బస్సుచార్జి లో 10 శాతం తగ్గించడమైనది. అలాగే నాగాయలంక నుండి బిహెచ్ఇఎల్ కు ఇప్పుడున్న రూ .910/- చార్జీ ని రూ 830/- కి తగ్గించడం అయినది దీని వలన నాగాయలంక నుండి Bhel కు రూ.80 రూపాయలు చార్జీ తగ్గును .అలాగే అవనిగడ్డ నుంచి బి హెచ్ఎల్ వారికి రు.890/- నుండి రు.820/- తగ్గును. అనగా రూ 70/- లు తగ్గును. అలాగే బిహెచ్ఎల్ నుంచి అవనిగడ్డ , నాగాయలంక లకు కూడా ఇదేవిధంగా చార్జీ తగ్గించడం అయినది. కావున ప్రయాణికులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవనిగడ్డ డిపో మేనేజర్ హనుమంతరావు అన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం 9-12-2025

# దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు విరాళాల రూపంలో సహాయం అందించేందుకు ముందుకు రావాలి-జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపు







**మచిలీపట్నం డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్**

సాయుధ దళాల పతాక దినోత్సవం పురస్కరించుకొని సోమవారం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి కే కళ్యాణి వీణ ఆధ్వర్యంలో మచిలీపట్నం, పెడన మాజీ సైనికుల సంక్షేమ సంఘం సభ్యుల సమక్షంలో ఎన్సిసి క్యాడేట్లు జిల్లా కలెక్టర్కు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశ సరిహద్దుల్లో ఎంతో శ్రమకోర్చి సైనికులు పోరాడుతున్నారని, వారి త్యాగం వలన మనమంతా సురక్షితంగా ఉండగలుగుతున్నామన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు తమ వంతు ఆర్థిక సహాయం అందించి సైనిక సంక్షేమ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. అనంతరం మీకోసం సమావేశం మందిరంలో స్టిక్కర్లను ఆవిష్కరించి జిల్లా అధికారులు సిబ్బంది అందరికీ సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్టిక్కరింగ్ చేయించారు. జిల్లా కలెక్టర్ తోపాటు సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు కె ఆర్ ఆర్ సి ఎస్డిసి శ్రీదేవి, ఆర్డిఓ స్వాతి జిల్లా అధికారులు వారికి తోచిన విరాళాలు అందజేశారు. అనంతరం అందరూ కలిసి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు పెద్ద ఎత్తున చేశారు. ఈ కార్యక్రమంలో సైనిక సంక్షేమ శాఖ కార్యాలయ పర్యవేక్షకులు ఈశ్వరరావు మచిలీపట్నం, పెడన మాజీ సైనికుల సంక్షేమ సంఘాల సభ్యులు, ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.



# మాచర్ల పార్క్ సెంటర్: ట్రాఫిక్ కష్టాలకు ఏఎస్ఐ రమేష్ బాబు చెక్!




**మాచర్ల : డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్**

పట్టణంలోని అత్యంత రద్దీ కూడలి అయిన పార్క్ సెంటర్ వద్ద వాహనదారులకు, పాదచారులకు ఏర్పడుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను నివారించేందుకు స్థానిక ఏ ఎస్ఐ రమేష్ బాబు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నిత్యం పర్యవేక్షిస్తూ, అవాంతరాలు లేకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తుండడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకుంటున్నారు.

**రద్దీకి కారణాలు, పరిష్కార మార్గాలు**

పార్క్ సెంటర్‌లో ప్రధాన రహదారులతో పాటు, సమీపంలోని వాణిజ్య సముదాయాలు, ఆటో స్టాండ్‌లు ఉండటం వలన ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ విపరీతంగా ఉంటుంది. సరైన సిగ్నల్ వ్యవస్థ లేకపోవడం, కొన్నిసార్లు నిబంధనలు పాటించకుండా వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలపడం వలన తరచూ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్నాయి. ఈ సమస్యలను గుర్తించిన ఏ ఎస్ఐ రమేష్ బాబు, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి నిరంతరం కూడలి వద్ద అందుబాటులో ఉంటున్నారు. రోజువారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని, వాహనాల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, ఏమాత్రం ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూస్తున్నారు. ముఖ్యంగా బస్సులు, ఆటోలు స్టాండ్‌ల వద్దే ఆగేలా చూస్తూ, ప్రధాన రహదారిపై అడ్డంగా నిలపకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులకు జరిమానాలు విధించడంతో పాటు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో వాహనదారులు కూడా నిబంధనలు పాటించేందుకు ముందుకు వస్తున్నారు. ఏ ఎస్ఐ రమేష్ బాబు వ్యక్తిగత చొరవతో ట్రాఫిక్ సమస్యలు చాలావరకు పరిష్కారమయ్యాయని, ముఖ్యంగా అత్యవసర పనులు ఉన్నవారు త్వరగా గమ్యస్థానాలకు చేరుకోగలుగుతున్నారని స్థానిక వ్యాపారులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించండి.




**గుంటూరు డిసెంబర్ 8 (లక్ష్యం న్యూస్)**

పిజిఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్ కి ప్రజల నుండి అందే ఫిర్యాదులు, అర్జీలను క్షేత్ర స్థాయిలో విభాగాదిపతులే పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 26 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా మేయర్ తో కలిసి ప్రజల నుండి అర్జీలు తీసుకొన్న కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. సోమవారం జరిగే కార్యక్రమానికి క్షేత్ర స్థాయి అధికారులు కూడా హాజరైతే సమస్యల పరిష్కారం తేలికవుతుందని పేర్కొన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు అర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 33 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 13, ఇంజినీరింగ్ విభాగం 9, రెవెన్యూ విభాగం 3, ప్రజారోగ్య విభాగం 7 ఉపా సెల్ విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయన్నారుకార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ(ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

# సహకార ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కేడీసీసీ బ్రాంచ్ వద్ద నిరసన




**మొవ్వ డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జేఏసీ) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మండలంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి ఉద్యోగులు మొవ్వ కేడీసీసీ బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్ సుధీర్ గారికి వినతి పత్రం సమర్పించి అనంతరం బ్రాంచ్ ఆఫీస్ ముందు నిరసన చేయడం జరిగినది. మండల వ్యాప్తంగా ఈరోజు సహకార సంఘాల ఆఫీసులు పనిచేయలేదు. మండలంలో కాజ ,కోసూరు, మొవ్వ, మొవ్వపాలెం, కూచిపూడి, చినముత్తేవి గ్రామాల పరిధిలో ఉన్న పిఎసిఎస్ లో ఉద్యోగులు ఈరోజు తమ దీర్ఘకాల సమస్యల పరిష్కారం కోసం ప్లే కార్డులతో నిరసన కార్యక్రమం జరిగినది. జీ వో నెంబర్ 36 ఆమలు పరిచి 2019 మరియు 2024 పెండింగ్ లో ఉన్న వేతన సవరణలు చేయాలని, అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని గ్యాడ్యూటీ సీలింగ్ లో రెండు లక్షల మాత్రమే చెల్లిస్తున్నారు గ్యాడ్యూటీ చట్టాన్ని అమలుపరచి చట్టం ప్రకారం గ్యాడ్యూటీ చెల్లించాలని ,ఉద్యోగులకు ఐదు లక్షల తక్కువ కాకుండా ఆరోగ్య బీమాను కల్పించి ఉద్యోగి సర్వీసులో మరణిస్తే ఆ కుటుంబానికి ఆధారములు లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి 50 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలి. రిటైర్మెంట్ వయసు ప్రభుత్వం ఉద్యోగులకు అమలయ్యే 62 సంవత్సరాలకు పెంచాలి ఉద్యోగుల జీత భత్యాలను డ్యూ టు పద్దులను రద్దు చేయాలి .2019లో చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి వారికి కూడా జీ వో నెంబర్ 36 ను అమలుపరచాలి .డి సి సి బి ల ద్వారా కాకుండా రైతులకు డైరెక్ట్ గా ఋణాలు పిఎసిఎస్ ల సంఘాల ద్వారా అందే విధంగా చర్యలు తీసుకోవాలి .సంఘాలు చెల్లించిన షేర్ దనం పై కనీసం ఆరు శాతం డివిడెంట్ లేదా వడ్డీ చెల్లించాలి .అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ క్లర్క్ లేదా కంప్యూటర్ ఆపరేటర్లను సీనియారిటీ ప్రాతిపదికన ఖాళీగా ఉన్న సీఈవో పదవులను వీరితో భర్తీ చేయాలి .అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డి ఎల్ ఈ సి ద్వారా రిక్రూట్మెంట్ జరగాలి .తదితర సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 6 నుండి 5 జనవరి 2026 వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక జేఏసీ మొవ్వ మండల నాయకులు పింగళి వెంకటరమణ ,జొన్నలగడ్డ సత్యనారాయణ తెలియజేసినారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఒడుగు గంగాధర్ ప్రసాద్, మొవ్వ మండల కన్వీనర్ కొడాలి శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, మండల బిల్లింగ్ వర్కర్స్ నాయకులు సుబ్రమణ్యం,మొవ్వ పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు తాతినేని చిన పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమానికి మద్దతు ప్రకటించి ప్రభుత్వం ఉద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరినారు.

# మచిలీపట్నంలో టిడిపి బిజెపి నేతల మధ్య వాగ్వి వాదం నిరసన "కొద్దిసేపు ఉద్రిక్తత"




**మచిలీపట్నం డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్**

మచిలీపట్నంలో టిడిపి బిజెపి నేతల మధ్య సోమవారం ఉదయం వాగ్వివాదం చోటు చేసుకోవడంతో పాటు నిరసన తెలియజేయడంతో కొద్దిసేపు ఉధృత పరిస్థితి ఏర్పడింది గతంలో ఎన్టీఆర్ సర్కిల్ గా రికార్డులో ఉండగా అక్కడ వాజ్పేయి విగ్రహం ఏర్పాటుకు బిజెపి సిద్ధమయింది ఈ నేపథ్యంలో అక్కడ వాజ్పేయి విగ్రహం పెట్టొద్దంటూ టిడిపి నేతలు నల్ల రిబ్బన్లు ధరించి కొద్దిసేపు నిరసన తెలిపారు కూటమి ప్రభుత్వం లో కలిసి ఉండవలసిన బీజేపీ టిడిపి నేతలు వాగ్వి వాదంతో పాటు నిరసన తెలియజేయడంతో మచిలీపట్నంలో చర్చినియాంసముగా మారింది ఆఖరికి పోలీసుల రంగ ప్రవేశం చేసి ఇరువురితో మాట్లాడి సర్ది చెప్పారు



# ఘనంగా పాతూరి జన్మదిన వేడుకలు...




**మంగళగిరి డిసెంబర్ 08 ( లక్ష్యం న్యూస్)**

పెదవడ్లపూడి శివాలయం సెంటర్లో కూటమి నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బీజేపీ రాష్ట్ర ఫోటో కాల్ ఇంచార్జి, మాజీ జెడ్పి చైర్మన్ పాతూరి నాగభూషణం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు ఏర్పాటు చేసిన కేకును బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తో కలసి పాతూరి నాగభూషణం నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేశారు. కూటమి కార్యకర్తలు బాణాసంచా కాల్చి ఆనంద ఉత్సవాలు జరుపుకున్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మాట్లాడారు. పాతూరి నాగభూషణం జన్మదినోత్సవ సంబరాలు ఇంత జనం మధ్య చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వ్యవసాయం, గో సేవ, దైవ సేవ అవే పరమార్ధంగా భావించి వాటి కోసమే జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి మాకు పరిచయం అవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. 15 రోజులు పాటు రాయలసీమ నుంచి శ్రీకాకుళం వరకు చేయబోయే అటల్ మోడీజీ సుపరిపాలన యాత్రకు బస్సు అందజేసిన పాతూరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామినేని ఫౌండేషన్ చైర్మన్ రామినేని ధర్మ ప్రచారక్, మాజీ సర్పంచ్ పాతూరి సుధారాణి, గోమాత- గోశాల కన్వీనర్ పాతూరి శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర నాయకులు రమేష్ నాయుడు, కూటమి నాయకులు అన్నే శరత్, చల్లపల్లి కిరణ్, గడ్డిపాటి సాంబశివరావు, యువరాణి, వాసం శ్రీనివాసరావు జవ్వాది అమ్మయ్య చౌదరి, జీ సాంబశివరావు, మురళి తదితరులు పాల్గొన్నారు. కాగా తొలుత భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరం వద్ద అటల్ మోడీజీ సుపరిపాలన యాత్ర చేయబోయే బస్సు కు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రజాసక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ లక్ష్యం ప్రభుత్వ విప్ ఎమ్ ఎల్ ఏ తంగిరాల సౌమ్య




**నందిగామ డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్**

నందిగామ కాకాని నగర్ కార్యాలయంలో నియోజకవర్గంలో 44 మంది లబ్ధిదారులకు 26 లక్షల 76,793 రూపాయల చెక్కులను అందచేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం చంద్రబాబునాయుడు నిలిచారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
మంగళవారం 9-12-2025

## పేదలకు అండగా నిలవడమే ఖిద్మత్ టీమ్ ధ్యేయం

-ఖిద్మత్ టీమ్ లీడర్ షేక్ షఫీ
-ఖిద్మత్ టీమ్ లో చేరిన పలువురు యువకులు



**మంగళగిరి డిసెంబరు 08 ( లక్ష్యం న్యూస్)**
కుల, మత, రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు అండగా నిలవడమే ఖిద్మత్ టీమ్ ధ్యేయమని షేక్ షఫీ అన్నారు. ఆదివారం పలువురు యువకులు ఖిద్మత్ టీమ్ లో చేరారు. ఖిద్మత్ టీమ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఖిద్మత్ టీమ్ లీడర్ షేక్ షఫీ మాట్లాడుతూ... నేటి సమాజంలో చాలామంది యువకులు సినిమాలు షికార్లతో కాలం గడుపుతూ ఉంటారని, తమకు ఉన్న దాంట్లో కొద్ది మొత్తాన్ని ఇతరుల మేలు కోసం కేటాయించాలనే ఉద్దేశ్యంతో పలువురు యువత ఖిద్మత్ టీమ్ లో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. కరోనా సమయంలో ఎంతోమంది మృతులకు వారి వారి ఆచారాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఎందరో నిరుపేదలకు కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఆర్థిక సహాయం అందజేయడం నేటికీ కొనసాగుతూనే ఉందన్నారు. సంపాదనే ప్రధానం కారాదని, సేవా కార్యక్రమాలకు సైతం కొంత మొత్తం వెచ్చించి మనసుకు ప్రశాంతత చేకూర్చుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి మనిషికి జీవితంలో సంతృప్తి అవసరమని, ఇందుకు సేవా కార్యక్రమాలే సరైనవన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలతోనే జీవితానికి సార్ధకత చేకూరుతుందన్నారు. ఖిద్మత్ టీమ్ లో మరింత మంది యువత భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

## సైనికుల సేవ లు వెలకట్టలేనివి

**గుంటూరు, డిసెంబరు 8 (లక్ష్యం న్యూస్)**
భారత సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగింది. సాయుధ దళాల పతాక దినోత్సవానికి ముందుగా తన మొదటి విరాళం అందించి పతాక దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైనికులు వారి ప్రాణాలు త్యాగం చేస్తూ మనల్ని కాపాడుతున్నారన్నారు. ప్రజలు అందరూ కుటుంబాలతో ప్రశాంతంగా జీవిస్తున్నామని అందుకు కారణం సైనికుల త్యాగాలు అన్నారు. సైనికులు కుటుంబాలను వదిలి పెట్టీ దేశ సరిహద్దుల్లో సియాచిన్ వంటి తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో సైతం రక్షణగా నిలిచి దేశాన్ని రేయింబవళ్ళు కాపాడుతున్నారని చెప్పారు. సైనికుల సేవలు ఎంతగా కొనియాడినా తక్కువేనని పేర్కొన్నారు. అటువంటి సైనికులకు, వారి కుటుంబాలకు ప్రతి వ్యక్తి రుణపడి ఉంటారని, వారికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. మనకు స్వాతంత్ర్యము సిద్ధించినప్పటి నుండి నేటి వరకు సాయుధ దళాలు దేశం లోపల, బయట ఎన్నో సవాళ్లను ఎదుర్కొని విరోచితమైన సేవలు అందిస్తూ దేశ రక్షణకు ఎంతగానో శ్రమిస్తున్నాయన్నారు. దేశ రక్షణలో అసువులు బాసిన వీరజవానులు, వారి పై ఆధార పడిన వారి సంక్షేమం, మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువుల సంక్షేమంకు డిసెంబర్ 8న జరుపుకొను పతాక దినోత్సవానికి సహాయం అందిద్దామని విజ్ఞప్తి చేశారు. పతాక దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలను, వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలు తదితర అన్ని రంగాల ప్రజలువిరివిరిగా విరాళాలు అందించాలని కోరారు. " మీరు అందించిన ఈ సహాయం దేశ రక్షణలో అసువులు బాసిన వీర జవానుల కుంటుంబ సంక్షేమం, వారి పునరావాసానికి ఎంతగానో ఉపయోగపడుతుంది" అన్నారు. సైనికులు వారి అవసరాలకు కార్యాలయాలకు వచ్చినపుడు అత్యంత




ప్రాధాన్యత ఇచ్చి సమస్యలు పరిష్కారంలో చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్. గుణశీల మాట్లాడుతూ ప్రజలు ఆన్ లైన్ ద్వారా విరాళాలు అందించవచ్చున్నారు. విరాళాలను డైరెక్టర్, సైనిక సంక్షేమ శాఖ, మధు గార్డెన్స్, విజయవాడ 520 010 వారికి ఆన్ లైన్ ద్వారా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యం జి రోడ్డు, గవర్నర్ పేట, విజయవాడ (16857)కు కరెంట్ అకౌంట్ నెంబరు : 33881128795, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్ (IFSC Code) SBIN0016857, MICR Code. 520002046 ద్వారా గాని లేదా డైరెక్టర్, సైనిక్ వెల్ఫేర్, (Director, Sainik Welfare), విజయవాడ పేరు మీద చెక్కును జిల్లా సైనిక సంక్షేమాధికారి, గుంటూరు హిందూ కాలేజీ ఎదురుగా ఉన్న సైనిక సంక్షేమాధికారి కార్యాలయంలో సమర్పించవచ్చున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ.17,67,363 సాయుధ దళాల పతాక నిధికి సేకరణ జరిగిందన్నారు. ఇందులో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ రూ.6.40 లక్షలు, మెప్మా రూ.2.05 లక్షలు, వి.ఐ.టి యూనివర్సిటీ రూ.2.50 లక్షలు, ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ రూ.1.30 లక్షలు, డా.పి కళావతి లక్షరూపాయలు, కోస్టల్ బ్యాంక్ లక్ష రూపాయలు, మాజీ సుబేదార్ నాగమల్లేశ్వర రావు లక్ష రూపాయలు విరాళాలుగా అధిక మొత్తంలో అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఎక్కువ మొత్తంలో విరాళాలు అందించిన డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి, వి.ఐ.టి రిజిస్ట్రార్ చంద్ర శేఖర్, కోస్టల్ బ్యాంక్ మేనేజర్ షేక్ గౌస్ భాషాకు జిల్లా కలెక్టర్ సత్కరించారు. 2023 అక్టోబరు 17వ తేదీన ఉత్తరాఖండ్ కుమాన్ సెక్టార్ లో ఆపరేషన్ స్నో లెపర్డ్ సైనిక చర్యలలో భాగంగా వెళుతూ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన చిట్టుమడుగుల వాసు కిషోర్ భార్య చిట్టుమడుగుల నవీనను సత్కరించడమే కాకుండా 3 వందల గజాల ఇంటి స్థలంను ఏటుకూరులో మంజూరు చేస్తూ అందజేశారు.జిల్లా సైనిక సంక్షేమ సంఘం ప్రతినిధులు వినతి పత్రంను జిల్లా కలెక్టర్ కు అందజేస్తూ జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయానికి దారి నిర్మాణానికి ఉన్న అడ్డంకులు తొలగించాలని, మాజీ సైనికులకు కనీసం 175 గజాల స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో వెల్లువెత్తిన ఫిర్యాదులు



**గుంటూరు, డిసెంబరు 8( లక్ష్యం న్యూస్)**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో 351 అర్జీలు అందాయి. సోమవారం ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రజలు నుండి అర్జీలు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులు ప్రతి అర్జీని విధిగా పరిశీలించి తగిన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అందిన వినతులలో కొన్ని వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గుంటూరు పట్టణం మారుతీనగర్ కు చెందిన షేక్ మదర్ సాహెబ్ వృధాప్య పింఛను మంజూరుచేయాలనిఅర్జీసమర్పించారు. గుంటూరు పట్టణం రామిరెడ్డినగర్ కు చెందిన షేక్ ఖైరణ్ అప్కస్ ద్వారా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. గుంటూరు పట్టణం రెడ్డి పాలెంకు చెందిన జి.నిర్మాల దేవి తనకు ఇంటిని మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.దుగ్గిరాల మండలం చింతలపూడికి చెందిన తిరుపతమ్మ అర్జీని సమర్పిస్తూ ఆక్రమణలు తొలగించుటకు చర్యలుతీసుకోవాలని కోరారు.తాడికొండ మండలం బండారుపల్లికి చెందిన జాల ఏసయ్య వికలాంగుల పింఛను మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. గుంటూరు పట్టణం కొండయ్య కాలనీకి చెందిన జజ్జరి రమణ వితంతు పింఛను మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు.కొలిపర మండలం అత్తోటకు చెందిన ఎస్.పిచ్చయ్య రీ సర్వే చేయాలని కోరుతూ ఆర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు, జిల్లా విద్యా శాఖ అధికారి సి.వి. రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్య వేదిక ఆధ్వర్యంలో చల్లపల్లిలో ధర్నా



**చల్లపల్లి డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్**
వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుమేరకు దీర్ఘకాల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ కృష్ణాజిల్లా చల్లపల్లి కేడీసీసీ బ్యాంక్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు ఈ ధర్నాలు చల్లపల్లి ఘంటసాల మోపిదేవి మండలాల్లోని సహకార సంఘాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన




తెలిపారు జీవో నెంబర్ 36 ని అమలు చేయాలని పెండింగ్ లో ఉన్న వేతన సవరణ చేయాలని గ్రాడ్యుటీ చట్టాన్ని అమలు చేయాలని రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు అమలు చేయాలని ఆరోగ్య భీమా కల్పించాలని తదితర డిమాండ్లతో కూడిన నినాదాలు చేసి నిరసన తెలిపారు ఉదయము నుండి సాయంత్రం వరకు నిరసన కొనసాగగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కే డి సి సి బ్యాంక్ అధికారికి అందించారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చంద్ర రవి కృష్ణారావు చక్రపాణి శ్రీనివాసరావు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పత్రిక జన సందేశ్ ఎడిటర్ కు నివాళులు



**నందిగామ డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్**
మొదటి తరం బిజెపి నాయకుడు ఏకత్వతా మానవతావాద సిద్ధాంత ప్రచారకర్త బిజెపి పత్రిక జన సందేశ్ ఎడిటర్ నందిగామ ప్రాంతంలో సీనియర్ జర్నలిస్ట్ (ఆంధ్రప్రభ) ఆడిటర్ నందిగామ ప్రాంతంలో బిజెపి ఎదుగుదలకు చేయూతనిచ్చిన అన్నప్రగడ శివరామకృష్ణ ప్రసాద్ కి నందిగామ పట్టణ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నందిగామ ప్రాంతంలో ఈరోజుకు స్థిరంగా నిలబడటానికి కారణం ఇలాంటి నాయకుల త్యాగాలేనని తెలిపారు సీనియర్ నాయకులు సైదా మాట్లాడుతూ తమలాంటి వాళ్ళు అందరం ఏఎస్ఆర్ ప్రసాద్ అడుగుజాడల్లోనే పార్టీలోకి వచ్చి పనిచేసామని అని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కటుకూరి సుందర్రావు జిల్లా కార్యదర్శి పోరుగండి నరసింహారావు పట్టణ అధ్యక్షుడు మునగంటి కామేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శి మురుమూరు నరసింహారావు కంచెర్ల మండల కన్వీనర్ కాల్వ మహేష్ ఓబిసి మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎర్రగోర్ల లక్ష్మణ్ కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కొత్త సాంబశివరావు సీనియర్ నాయకులు సత్యనారాయణ రావూరి రమేష్ రామాచారి రమణ ఇంకా యువ మోర్చా రాష్ట్ర నాయకులు గొటిక శివ కృష్ణ రెడ్డి మహిళా మోర్చా నాయకురాలు రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## శీతాకాలంలో జాగ్రత్తలు తప్పనిసరి డాక్టర్ వేముల ప్రియాంక

**తెనాలి డిసెంబర్ 08 (లక్ష్యం న్యూస్)**
శీతాకాలంలో ఆరోగ్య సమస్యలు దరిచేరకుండా చలి నుండి శరీరాన్ని కాపాడుకుంటూ ప్రజలు తగు జాగ్రత్తలు పాటిస్తూ రుతువులలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నందుల పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక అన్నారు. చలికాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు వ్యాధుల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. చల్లని చలికాలంలో ఆరోగ్యం పై చాలా ప్రభావాన్ని చూపుతాయన్నారు. శీతాకాలంలో దగ్గు జలుబు గొంతు నొప్పి వైరల్ జ్వరాలు ఆస్తమా చర్మం పొడిబారడం ఎక్కువగా వస్తాయన్నారు . చలికాలంలో తేమశాతం బాగా తగ్గిపోవడంతో చర్మంలోని తేమ ఇగిరిపోయి చర్మం పొడి బారిపోతుందన్నారు. పెదవులు చెంపలు, చిట్లిపోవడం కాళ్లు చేతులలో పగుళ్లు రావడం దురద తోడవడం వంటి సమస్యలు వస్తాయన్నారు. పొడి బారిన చర్మమునకు మాయిశ్చరైజర్ క్రీములు , కొబ్బరి నూనె వంటివి లేపనం చేయాలన్నారు. దాహం వేసినా వెయ్యకపోయినా నీరు ఎక్కువగా తీసుకోవాలన్నారు. గోరువెచ్చ నీటితో స్నానం చేయాలన్నారు. చలికాలంలో రక్తనాళములు,సిరలు , ధమనులు సంకోచించి బీపీ పెరిగి గుండెపోటు గురి అయ్యే ప్రమాదం ఉందన్నారు. చలికి కీళ్లు బిగుచుకుపోయి కదలికలు కష్టంగా ఉంటాయని దానిని నివారించేందుకు కీళ్లను తరచూ కదిలిస్తూ ఉండాలన్నారు. చలికాలం జీర్ణశక్తి మందగిస్తుందని కూరగాయలు , పండ్లు , తీసుకుంటు క్రొవ్వులు, పాల ఉత్పత్తులు , మాంసం తక్కువగా తీసుకోవాలన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు, శ్వాసకోశ వ్యాధులు , ఊపిరితిత్తులు , ఆస్తమా రోగులు మంచు పడే సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలన్నారు. తెల్లవారుఝామున పొగమంచు ఎక్కువగా ఉంటుందని , సూర్యోదయం తర్వాతనే నడవడం , వ్యాయామం చేసుకోవాలన్నారు. చలి నుండి రక్షణ పొందడానికి ఉన్ని దుస్తులు , స్వెటర్లు, మాస్కులు, మఫ్లర్లు వాడాలన్నారు. శీతాకాలంలో ఋతువులలో వ్యాధులతో బాధపడే పడేవారు సమీపంలోని పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య



సేవలను వినియోగించుకోవాలని వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంకసూచించారు. ఈ సమావేశంలో ఆరోగ్య విస్తరణ అధికారి అందెబాలచంద్రమౌళి, పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ , హెల్త్ విజిటర్ చింతల ప్రసన్న పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ఆఖరి శనివారం దివ్యాంగుల గ్రీవెన్స్ డే: నిధుల వినియోగంపై నిగ్గు తేలుస్తాం

**గుంటూరు డిసెంబర్ 8 (లక్ష్యం న్యూస్)**
జిల్లాలోని దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్లో ప్రతి ఆఖరి శనివారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తామని కలెక్టర్ ఆన్సరియా తెలిపారు. అలాగే ఇటీవల విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ నిర్వహణకు అయిన నిధుల వివరాలను, వినియోగించిన తీరును దివ్యాంగుల ఫిర్యాదు మేరకు, విచారించి చర్యలు తీసుకుంటామనిఆమె వెల్లడించారు. కలెక్టరేట్లో సోమవారం ప్రజా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి ఆమె వినతుల స్వీకరించారు. అలాగే కార్యాలయం నుండి బయటకు వచ్చి, వీల్ చైర్ లో ఉన్న దివ్యాంగులను కలిశారు .వారి సమస్యలను, వినతులను, ఫిర్యాదులను ఆలకించారు. పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి నెల ఆఖరి శనివారం దివ్యాంగులకు, సమస్యలు చెప్పుకునే, పరిష్కరించుకునే అవకాశం కల్పించాలన్న జిల్లా ప్రతిభావంతుల ఆదరణ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు శివప్రసాద్, బ్రహ్మం ల వినతినికలెక్టర్ కలెక్టర్ ఆమోదించారు. అలాగే విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ నిర్వహణను మొక్కుబడిగా నిర్వహించిన అధికారులపై చర్యలు తీసుకోవా లని, 4 లక్షల రూపాయలు నిధులుకేటాయిస్తే ,తమకు కనీసం సక్రమ భోజనం కూడా పెట్టలేదని ,నిధులు ఏ విధంగా ఖర్చు చేశా రో తెలియజేసి ,విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించా లన్న ఫిర్యాదు పై కలెక్టర్ స్పందించారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ప్రభుత్వ అపార్ట్మెంట్ గృహాలలోనివసిస్తున్న దివ్యాంగులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను రోస్టర్ ప్రకారం భర్తీ చేయాలని కలెక్టర్ ను కోరారు. దివ్యాంగులతో పాటు శివప్రసాద్ ,బ్రహ్మం చేసిన వినుతులకు, ఫిర్యాదులకు కలెక్టర్ ఆన్సరియా సానుకూలంగా స్పందించారు. దివ్యాంగుల సమస్యలను, ఫిర్యాదులను జాప్యం లేకుండా సమగ్రంగా పరిష్కరిస్తామని అభయమిచ్చారు. కలెక్టర్ సానుకూల స్పందన పట్ల శివప్రసాద్, బ్రహ్మంతో పాటు దివ్యాంగులు హర్షం ప్రకటించారు. ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రతి రైతుకు యూరియా అందించాలి




**చీరాల డిసెంబర్ 8 (లక్ష్యం న్యూస్)**
ప్రతి రైతుకు యూరియా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనిని ఆ మేరకు చర్యలు తీసుకోవాలంటూ వైఎస్సార్ సీపీ రైతు విభాగం వారు సోమవారం జిల్లా కలెక్టర్ కు అర్జీ అందించినట్లు తెలిపారు. చీరాల నియోజకవర్గంలో మొత్తం 41 రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయని వాటిలో కొన్నిటికి మాత్రమే యూరియా సరఫరా చేసి మిగిలిన వాటికి చేయలేదని వారు అన్నారు. చీరాల వ్యవసాయ పరపతి సంఘం వారు ఇంతవరకు ఎరువులే తేలేదని నియోజకవర్గం లోని వేటపాలెం చీరాల మండలాల రైతులు యూరియా లేక ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులకు అందరికీ యూరియా అందేలా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో రైతు విభాగం నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## PMAY పథకం ద్వారా నియోజకవర్గంలో 337 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు

**నందిగామ డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్**
మనిషి కల సొంత ఇల్లు అటువంటి కలను నిజం చేసే విధంగా అర్హులైన అందరికీ PMAY పథకం ద్వారా నియోజకవర్గంలో 337 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు రేపు ఉదయం 10.30 గంటలకు నందిగామ బాబు జగజ్జీవన్ రావు భవన్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య చేతుల మీదుగా అందించబడును ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు వివిధ దశలలో 2 లక్షల 89 వేల రూపాయలు అందచేయడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి కూటమి నేతలు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు అందరూ పాల్గొనాల్సిందిగా మనవి రాష్ట్ర ప్రభుత్వం 100000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం. 1.5 రూపాయలు నరేగా ( ఉపాధి హామీపథకం ) 27000రూపాయలు స్వచ్ఛ భారత్ (మరుగుదొడ్డి నిర్మాణం) 12000రూపాయలు.



# విశాఖపట్నం 40 వ వార్డులో మెగా మెడికల్ క్యాంప్




**విశాఖపట్నం ,డిసెంబర్ 08.(లక్ష్యం న్యూస్)**
విశాఖపట్నం అన్ ఆర్గనైజ్డ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు పశ్చిమ నియోజకవర్గం 40 వార్డు ఏకేసి కాలనీలో మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది . ఈ క్యాంపులో ముఖ్యమైన వైద్య పరీక్షలు అన్ని ప్రజలకు ఉచితంగా చేయడం జరిగింది గుండె, ఊపిరితిత్తులు, కళ్లు, దంతాలు,చెవి ముక్కు గొంతు సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ, ఈసీజీ ,బిఎంఐ , ఎముకలకు సంబంధించిన పరీక్షలు లాంటి ఫుల్ బాడీ కి సంబంధించిన పరీక్షలు అన్నీ ఉచితంగా ప్రజలకు చేయించారు.మెడికల్ క్యాంపు కు ప్రముఖ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ మెడికవర్ హాస్పిటల్ ,ఇండస్ హాస్పిటల్స్, ఏఐఎన్యు, హాస్పిటల్ ,టి ఎస్ ఆర్ హాస్పిటల్స్, శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి హాస్పిటల్ వంటి ప్రముఖ మల్టీస్పెషల్టి హాస్పిటల్ వారు ఏకేసి కాలనీ 40 వార్డు ప్రజలందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్య పరీక్షల్లో ఏమైనా వ్యాధి నిర్ధారణ వచ్చిన వారికి ఉచితంగా ఇన్సూరెన్స్ ద్వారా సర్జరీకి సంబంధించి హాస్పిటల్ కి తీసుకు వెళ్లడం జరిగింది. సుమారు 300 మంది ఉచిత మెడికల్ క్యాంపు కి హాజరై చికిత్స పొందారు .ఈ మెగా మెడికల్ క్యాంపుకు ప్రముఖులు విశాఖపట్నం జిల్లా బిజేపీ అధ్యక్షులు పరశురామరాజు ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు డాక్టర్ కరణం రెడ్డి నరసింగరావు ,మౌర్య సింహ ముఖ్య అతిథులు గా విచ్చేసారు.విశాఖపట్నం జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు ములకపల్లి ప్రకాష్ 40 వార్డు అధ్యక్షురాలు మేఘన దుర్గ టిడిపి పశ్చిమ నియోజకవర్గ యువత ఉపాధ్యక్షుడు గుత్తుల మధుబాబు మల్కాపురం మండల అధ్యక్షులు రాజారావు గాజువాక లక్ష్మీ ఫర్నిచర్ అధినేత వెంకీ మరియు ఏ కే సి కాలనీ ప్రజలు యువత విశాఖపట్నం అన్ ఆర్గనైజ్డ్ వర్కర్స్ యూనియన్ మెంబర్స్ మధుబాబు ఏసు నిర్మల్ జోగా లీలా ప్రసాద్ రవి లోకేష్ వెంకటేష్ నానాజీ కేకేరాజు నాగరాజు శ్రీనివాస్ రావాడ ప్రసాద్ మురళి ఠాగూర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ మెడికల్ క్యాంప్ ని విజయవంతం చేశారు.

# బాల్యవివాహాలు అరికట్టడానికి 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక






- అధికారులతో ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్
- బాల్య వివాహాల సమాచారం తెలిస్తే 1098 కి ఫిర్యాదు చేయండి

**విశాఖపట్నం,డిసెంబర్ 08 (లక్ష్యం న్యూస్)**
బాల్యవివాహాలు అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ మీటింగ్ హాల్లో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహ రహిత రాష్ట్రంగా, దేశంగా చేయాలని ప్రభుత్వం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక చేసిందని ఆ ప్రకారం నవంబర్ 27 నుండి మార్చి 8 వరకు మూడు విడతలుగా ఈ కాంపెయిన్ జరుగుతుందన్నారు. నవంబర్ 27 నుండి అన్ని పాఠశాలలు కళాశాలలు, యూనివర్సిటీలలో ప్రతిజ్ఞ చేసి క్యాంపైన్ నిర్వహించాలన్నారు.విద్యార్థులతో ర్యాలీలు, డిబేట్లు ,పోటీలు నిర్వహించాలని, స్కూల్ అసెంబ్లీలలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సందేశాలు ఇవ్వాలన్నారు. పోలీస్ అధికారులు పీసీఎంఏ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పెళ్లిళ్లు జరిగే సమయంలో బాల్యవివాహాలు జరుగుతున్నది లేనిది పరిశీలించాలని, అవసరమైతే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పంచాయతీరాజ్ సిబ్బంది ప్రజలలో, స్వయం సహాయక సంఘాలలో అవగాహన కల్పించాలన్నారు. మైనర్లకు పెళ్లిళ్లు జరగకుండా మత పెద్దలు సహకరించాలని, గుడులు, మసీదులు, చర్చిలలో,ప్రతిజ్ఞ, పోస్టర్లు అంటించాలన్నారు. చైల్డ్ లైన్ అధికారులు ఎన్జీవోలు బాలివివాహాలు జరుగుతుంటే నిలుపుదల చేసి వారికి షెల్టర్ కల్పించాలని, ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే 1098 నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు. బాల్య వివాహరహిత జిల్లాగా చేయడానికి అందరూ అధికారులు ఎన్జీవోలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఇంచార్జ్ డిఆర్ఓ సత్తిబాబు, జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ వర్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి రామలక్ష్మి ,ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యానికి నిరసన:
## గుంతలు పూడ్చిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి





**గుంటూరు డిసెంబర్ 8 (లక్ష్యం న్యూస్)**
గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యాలకు కొంతమంది అధికారులు తూట్లు పొడుస్తున్నారని, ప్రజా సమస్యల గురించి తాను ఎన్నిసార్లు విజ్ఞప్తులు, వినతి పత్రాలు అందజేసిన అధికారులు ఏ కారణంతో పనులు చేయకుండా, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చేలాగా ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ప్రధాన రహదారుల్లో కనీసం గుంతలు పూడ్చే ప్రయత్నం చేయకపోవటం దేనికి సంకేతమో అధికారులు చెప్పాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేస్తూ, సోమవారం గుంటూరు మస్తాన్ దర్గా వద్ద జీటీ రోడ్డులో ప్రమాదకర స్థాయిలో ఏర్పడిన గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి స్వయంగా ప్రారంభించారు. అనంతరం గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ... గుంటూరు నగరానికి జీటీ రోడ్డు అత్యంత కీలకమైన ప్రధాన రహదారి అయినప్పటికీ గత సంవత్సరం నుంచి పూర్తిగా శిధిలావస్థకు చేరిందని, రోజూ వందలాది వాహనాలు, బస్సులు ఈ మార్గం గుండా ప్రయాణిస్తుండటంతో ప్రజలు తీవ్రమైన ప్రమాదాలకు గురవుతున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పాట్ హోల్ ఫిల్లింగ్ కోసం ప్రభుత్వ నిధులతో ప్యాచ్ వర్క్ చేసినప్పటికీ, ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని, కొత్త రోడ్డు మంజూరు, పాట్ హోల్ ఫిల్లింగ్ కోసం ఆర్ అండ్ బి, మున్సిపల్ కార్పొరేషన్, కలెక్టర్, కమిషనర్, సీఎస్ స్థాయివరకు అనేకసార్లు వినతులు ఇచ్చినా స్పందన లేకపోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా తన సొంత నిధులతో కంకర, డస్ట్ తెప్పించి ఈరోజు గుంతలు పూడ్చే శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. తాను స్వయంగా స్కూటీపై వెళ్లినప్పుడు కూడా ఈ గుంతల వల్ల ప్రమాదానికి గురయ్యానని, ఇక సామాన్య ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. ఖాళీస్థలాలు, వీధి కుక్కల బెడద, వీధి దీపాలు, డ్రైన్లు వంటి సమస్యలపై కూడా ఎన్నిసార్లు కోరినా అధికారుల నుంచి నిర్లక్ష్యమే ఎదురవుతోందని విమర్శించారు. ప్రజా ప్రతినిధిగా సమస్యలను లేవనెత్తడం తన బాధ్యత అని, ఆర్డర్లు వేయడం తన విధానం కాదని స్పష్టం చేస్తూ, చిన్న చిన్న సమస్యలను అయినా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అధికారులను కోరారు. త్వరితగతిన జీటీ రోడ్డుకు పూర్తిస్థాయి శాంక్షన్ మంజూరు చేసి తారుతో నిర్మాణం చేసి ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేశారు. అధికారులు ముందుకొచ్చి బాధ్యతగా పని చేయకపోతే ఇలాగే ప్రజల తరపున తాము బరిలోకి దిగుతామని హెచ్చరించారు.

# నరసరావుపేటలో హెరిటేజ్ మిల్క్ ప్రొడక్ట్స్ నూతన ఔట్‌లెట్ ప్రారంభం
## ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు





**నరసరావుపేట డిసెంబర్ 08 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డులో హెరిటేజ్ ఫ్రెష్ మిల్క్ %౦% మిల్క్ ప్రొడక్ట్స్ నూతన వ్యాపార కేంద్రం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరై, రిబ్బన్ కట్ చేసి ఔట్‌లెట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ వంటి ప్రముఖ సంస్థలు నరసరావుపేటలో కొత్త బ్రాంచ్‌లు ప్రారంభించడం పట్టణ ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పత్తులు సులభంగా అందేలా చేస్తుందని, ఇది స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా పెంచుతుందని పేర్కొన్నారు. ప్రారంభోత్సవంలో హెరిటేజ్ సంస్థ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొత్త ఔట్‌లెట్ ప్రారంభం సందర్భంగా హెరిటేజ్ తరపున ఆకర్షణీయమైన ఆఫర్లు, డిస్కౌంట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి శానిటేషన్ సిబ్బందికి చీరల పంపిణీ
## 108 ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు బల్లి కిరణ్ కుమార్.



**లక్ష్యం న్యూస్ (నాయుడుపేట) డిసెంబర్-08**
తిరుపతి జిల్లా నాయుడుపేట ప్రభుత్వ సిహెచ్ సి ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి బల్లి రమణమ్మ తృతీయ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆమె కుమారుడు 108 ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు బల్లి కిరణ్ కుమార్ చీరల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆసుపత్రి సూపండెంట్ డాక్టర్ అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ శానిటేషన్ వర్కర్లు ఆసుపత్రి పరిశుభ్రత కోసం రోజూ చేసే కష్టాన్ని మాటల్లో చెప్పలేమన్నారు.రోగుల ఆరోగ్య భద్రతలో వారు నిజంగా కనిపించని యోధులు అన్నారు.వారి సేవలకు గౌరవ సూచకంగా చీరలను అందజేశామని తెలిపారు. తన తల్లి బల్లి రమణమ్మ జ్ఞాపకార్థం సామాజిక సేవ కార్యక్రమాలను ప్రతి సంవత్సరం చేస్తున్నామని అన్నారు. తన తల్లి ఎప్పుడూ మనకు సాధ్యమైనంత వరకూ ఇతరులకు సహాయం చేయాలని నేర్పారని తెలియజేశారు.ఆ ఆలోచనతో చీరలు పంపిణీ చేశామని తెలిపారు.ఆసుపత్రి వైద్య అధికారి డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది పాత్రను ప్రశంసించారు. సిబ్బంది పరిశుభ్రతపైన చూపే శ్రద్ధ వల్లే ఆసుపత్రి నిత్యం ప్రజలకు మంచి సేవలు అందిస్తోందన్నారు. వీరిని గుర్తించడం అభినందనీయం అన్నారు. చీరలు అందుకున్న శానిటేషన్ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు.తమ సేవలను గుర్తించి గౌరవించినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు తమకు మరింత ఉత్సాహాన్ని ఇస్తాయి అని తెలియజేశారు.

# సౌత్ జోన్ పురుషుల వాలిబాల్ పోటీలకు సిద్ధమైన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జట్టు



**నరసరావుపేట డిసెంబర్ 08 (లక్ష్యం న్యూస్):::**
ఈ నెల 10 నుంచి 14 వరకూ జేఎన్టీయూ కాకినాడ లో నిర్వహించే సౌత్ జోన్ పురుషులు వాలీబాల్ పోటీలలో పాల్గొనేందుకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పురుషుల వాలిబాల్ గత నెల 27 వ తేదీన కృష్ణవేణి డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఎంపిక చేయడం జరిగిందని తెలిసినదే. తదుపరి డిసెంబర్ 2 నుంచి 8 వరకు తమ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఈ జట్టుకి శిక్షణ ఇవ్వడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ జట్టు కోచ్ గా ఈదర ఆది బాబు వ్యవహరించారు.జట్టు సభ్యులను నాతాని వెంకటేశ్వర్ల,తిరుపతి రావు అభినందనలు తెలిపారు.

# మురుగనీరు రైతు బేజారు

**పెదకాకాని, డిసెంబర్8. లక్ష్యం న్యూస్:**
పెదకాకాని గ్రామంలోని మురుగు నీరు పాతూరు నుంచి పొలాల పైకి చేరి పంట పొలాలు దెబ్బతింటున్నాయి. పొలంలోకి నీళ్లు రావడమే కాకుండా రైతులు పొలాలకు వెళ్లటానికి వీలు లేని విధంగా డొంక రహదారి మొత్తం ఈ నీటి వల్ల దెబ్బతింది. రైతులు వ్యవసాయ పరికరాలని, ఎరువులు పొలానికి తీసుకెళ్లటానికి నాన్న ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఈ మురుగు నీటి మార్గాన్ని పంట పొలాల వైపు రాకుండా నిరోధించాలి. అలాగే డొంక రహదారి అస్తవ్యవస్థంగా తయారయింది. ఈ రహదారిని పునర్ నిర్మాణం చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సహకరించి ఈ మురుగు నీటిని మళ్ళించటం గాక దెబ్బతిన్న డొంక రహదారిని నిర్మించవలసిందిగా కోరుతున్నారు. రైతుల విజ్ఞప్తిని మన్నించవలసిందిగా వేడుకుంటున్నారు.

# ప్రత్తి కొనుగోలు నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి



**పెదకాకాని, డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్ :**
గుంటూరు చంద్రమౌళి నగర్ C.C.I. కార్యాలయం వద్ద డిసెంబర్ 10వ తేదీ ఉదయం 10 గంటలకు జరగనున్న ధర్నాకు జిల్లాలోని ప్రత్తి రైతులు పాల్గొనాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ఏపీ రైతుఅధ్యక్షులు కొల్లి రంగారెడ్డి పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణలు మాట్లాడుతూ ఈ సంవత్సరం తుఫాన్లు, అధిక వర్షాల కారణంగా ప్రత్తి రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నప్పటికీ C.C.I. కఠిన నిబంధనలతో కొనుగోలు చేయకపోవడం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు.రైతులకు మద్దతు ధర గా రాష్ట్ర ప్రభుత్వం 8110 రూపాయలు ప్రకటించిందని అయినప్పటికీ రైతులు తీసుకెళ్లిన పత్తిలో తేమ లేదని పత్తి బాగోలేదనే నెపంతో 5000, 6000 రూపాయలకు కొనటం జరగటం వలన రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, నష్టపోయిన వారికి ఇన్పుట్ సబ్సిడీ, బీమా పరిహారం ఇవ్వాలని, స్వామినాథన్ సిఫారసుల ప్రకారం క్వింటా రూ.12,000 మద్దతు ధరను కేంద్రం నిర్ణయించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రత్తి దిగుమతులపై సుంకం జి.ఓ.ను ఉపసంహరించుకోవడంతో పాటు, రవాణా ఛార్జీలు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలన్నారు, ప్రత్తి పండించే ప్రాంతాలన్నింటిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ నెల 10వ తేదీ నాడు జరిగే సిసిఐ కార్యాలయం ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని రైతులందరూ పాల్గొని విజయవంతం చేసి పత్తికి గిట్టుబాటు ధర సాధించేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో దర్శి లింగారావు బొట్టు శ్రీనివాసరావు ఏలూరు అశోక్ బాబి తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో డిస్ట్రిక్ట్ లెవల్ పారా ఒలింపిక్స్ క్రీడలు
## ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద



**నరసరావుపేట డిసెంబర్ 08 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లాలోని నరసరావుపేటలో శంకర భారతిపురం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో డిస్ట్రిక్ట్ లెవల్ వన్‌డే స్పోర్ట్స్ పారా ఒలింపిక్స్ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు . నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, సమగ్ర శిక్ష వికలాంగుల పారా ఒలింపిక్స్ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి దాదాపు 300 మంది వికలాంగ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ సమాజంలో మానసిక వికలాంగులు ఎక్కువ శాతం ఉన్నారని అన్నారు. “వారి కన్నా శారీరక వికలాంగులు చాలా ఉన్నతులు” అని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో భవిత సెంటర్ల ప్రాధాన్యతను వివరిస్తూ ఇవి వికలాంగుల అభివృద్ధికి కీలకమని తెలిపారు. “భవిత సెంటర్ల ద్వారా వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఉమ్మడి కూటమి ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ ఫలాలు ఎంతో ముఖ్యమైనవి” అని ఆయన వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 6,000 మంది వికలాంగ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. 28 మండలాల్లో భవిత సెంటర్లు ఉన్నాయని, వీటి ద్వారా వికలాంగులకు అవసరమైన సేవలు అందిస్తున్నామని చెప్పారు.తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎస్ఎస్ఎన్ కళాశాల కమిటీ అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో పారా ఒలింపిక్స్ క్రీడాకారులకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే క్రీడా ప్రాంగణాన్ని ఎస్ఎస్ఎన్ కళాశాలలో జరుపుకునేందుకు అనుమతి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అరాచకం నుంచి అభివృద్ధి వైపు

- సాగర్ పర్యాటక ప్రాంత అభివృద్ధి పై జూలకంటి మార్క్
- భయం గుప్పిట్లో నుంచి ప్రశాంతంగా నాగార్జున సాగర్.



**విజయపురిసౌత్ : 08 డిసెంబర్ ( లక్ష్యం న్యూస్)**

నాగార్జునుడు నడయాడిన విజయపురిసౌత్ ప్రాంతం ప్రశాంత కు మారుపేరుగా నిలుస్తుంది.అయితే గత వైసిపి ప్రభుత్వం లో పాలకులు పర్యాటక ప్రాంతమైన నాగార్జున సాగర్, విజయపురిసౌత్ ను రావణ క్రాష్టంగా మార్చి వేధింపులు సాధింపులకు గురి చేసిన సంఘటనను ఇప్పటికీ స్థానికులు మరువలేక పోతున్నారు.ఎదురు ప్రశ్నిస్తే అక్రమ కేసులు,ఇళ్లకు తాగునీరు,విద్యుత్ సరఫరా నిలిపివేయిస్తూ,భౌతిక దాడులకు గురి చేస్తూ భయాందోళన సృష్టించారు.అక్రమ గ్రానైట్,గంజాయి,భూముల కబ్జాలు,కిడ్నాపులు,అక్రమ తెలంగాణా మద్యం తో కోట్లాది రూపాయలు పోగేసుకొని కన్నుమిన్ను కనపడకుండా యథేచ్ఛగా రెచ్చిపోయారు.అప్పట్లో పోలీస్ స్టేషన్ లోనే వైసీపీ నేతలు మద్యం పార్టీలు చేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయంటే అరాచకం ఏవిధంగా రాజ్యమేలిందో ఊహించుకోవచ్చు.మాచర్ల లో టీడీపీ ఎమ్మెల్యే గా బ్రహ్మారెడ్డి గెలుపొందగానే అరాచకానికి పాల్పడ్డ శక్తులు సాగర్ వదిలి తెలంగాణ రాష్ట్రానికి పారిపోయారు.ఏడాదిన్నర గడిచిన అనంతరం ఇప్పుడిప్పుడే అజ్ఞాతం వీడుతున్నారు.

**అభివృద్ధి దిశగా సాగర్ పర్యాటక ప్రాంతం ..**

గత 15 ఏళ్లుగా అభివృద్ధి కి నోచుకోని పర్యాటక ప్రాంతమైన విజయపురి సౌత్ ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి గెలుపుతో అరాచకం నుంచి అభివృద్ధి బాట పట్టింది. నాగార్జున సాగర్ టూరిజం అభివృద్ధి కి 25 కోట్లు,ఎత్తిపోతల జిప్ లైన్,జిప్ సైకిల్ నిర్మాణం,నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కాలనీ రహదారులకు 5 కోట్లు,జలసిరి పథకం కింద ఇంటింటికీ తాగునీటి పథకానికి 1200 కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి.గత వైసీపీ ప్రభుత్వం లో అభివృద్ధి కి నోచుకోని మాచర్ల-సాగర్ వయా కొత్తపల్లి రహదారికి రూ.31 కోట్లు కేటాయించారు.నూతన రహదారి పనులు ఆలస్యం కావడంతో ఆ రహదారికి 11 కీ.మీ మేర తక్షణ మరమ్మతులకు 5 కోట్లు కేటాయించారు.సాగర్ ప్రాజెక్టు కాలనీ కి కేటాయించిన రూ.5 కోట్ల నిధులలో రూ.2.6 కోట్లను సాగర్ డ్యామ్ నిర్మాణ సమయం నుంచి సుమారు 6 దశాబ్దాలుగా అభివృద్ధి కి నోచుకోని సాగర్ క్యాంపు మత్యకారుల కాలనీ లో 2.5 కీమీ మేర నూతన సీసీ రోడ్లకు కేటాయించడం తో రహదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.అలాగే గతంలో నిర్వీర్యం గా మారిన ఏపీ టూరిజం లాంచీ స్టేషన్ లో మూడు లాంచీలను పూర్తి స్థాయిలోకి అందుబాటులోకి తీసుకువచ్చారు.రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న ఆర్టీఏ చెక్ పోస్ట్ ను తొలగించడంతో పర్యాటక ప్రాంతానికి సందర్శకులు పెరిగారు.సాగర్ వద్ద టెంట్ సిటీ నిర్మాణం కోసం 5 ఎకరాల భూమిని అధికారులు పరిశీలించారు.ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కృషితో ప్రత్యేక పంచాయితీ గా విజయపురిసౌత్ రూపొందుద్దికుంటున్న నేపథ్యంలో కాలనీ వాసుల కళ నెరవేరబోతుంది.జూలకంటి బ్రహ్మారెడ్డి ఎమ్మెల్యే గా గెలిచిన ఏడాదిన్నర కాలంలోనే పర్యాటక ప్రాంతం అభివృద్ధి పథంలోకి రావడం తో స్థానికులతో పాటు పర్యాటకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి గెలుపు తో పర్యాటక ప్రాంతమైన నాగార్జున సాగర్ లో భయానక వాతావరణం వీడి ప్రశాంతత నెలకొనడంతో పాటు అభివృద్ధి పరుగులు పెడుతోందని కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# హెచ్ఐవి/ ఎయిడ్స్ రోగుల పట్ల ఉత్తమ సేవలు
## జాతీయ స్థాయిలో ఉత్తమ పురస్కారం



**నరసరావుపేట డిసెంబర్ 08 (లక్ష్యం న్యూస్)::**

హెచ్ఐవి/ ఎయిడ్స్ రోగుల పట్ల ఉత్తమ సేవలు అందించినందుకు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడంలో పల్నాడు జిల్లా నరసరావుపేట ఏ ఆర్ టి కేంద్రానికి జాతీయ స్థాయిలో ఉత్తమ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ఈ పురస్కారని డిసెంబర్ 1 న ప్రపంచ ఎయిడ్స్ డే 25 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె నీలకంఠ రెడ్డి పల్నాడు జిల్లా నరసరావుపేట ఏ ఆర్ టి కేంద్రంలో పనిచేసే డాక్టర్ శారద కి బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి మాట్లాడుతూ గత ఏడాది ఉత్తమ పనితీరు కనబరించినందుకు గాను పల్నాడు జిల్లా నరసరావుపేట ఏఆర్ టి కేంద్రానికి జాతీయ స్థాయిలో ఉత్తమ పురస్కారం లభించింది అని చెప్పడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను జిల్లా లో పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామని చెప్పడం జరిగింది. జాతీయ స్థాయిలో ఉత్తమ పురస్కారం అందుకున్న నరసరావుపేట ఏఆర్ టి సిబ్బంది నీ , జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సిబ్బంది నీ ఈ సందర్భంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా లె ప్ర సి ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ మాధవి లత, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది,ఏర్ టి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పల్లె బాటలో మండల తెదేపా ఇంచార్జ్
## పల్లెబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన టిడిపి యువ నాయకుడు యనమల మదన్మోహన్

**లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరో**

మౌలిక వసతులు కల్పన ధ్యేయంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో ముందుకెళ్తామని లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ యనమల మదనమోహన్ పేర్కొన్నారు పల్లెబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మద్దిరేవుల గ్రామం ఎస్సీ కాలనీ కొత్త మాదిగ పల్లిలో పర్యటించారు ఎస్సీ కాలనీ వాసులు సమస్యలను మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లారు గత ప్రభుత్వం మాకు ఊరిలోకి సిమెంట్ రోడ్డు సౌకర్యం కల్పించలేదని రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలని కోరగామదన్ మోహన్ వెంటనే స్పందించి రెండు రోజుల్లో జెసిబి పెట్టి జంగిల్ క్లీనింగ్ చేపించి సిమెంట్ రోడ్డు
ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు గత ప్రభుత్వంలో ఓ వృద్ధునికి పెన్షన్ కూడా ఇవ్వలేదని మదన్మోహన్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి పెన్షన్ మంజూరుకు చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు ,మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ మండల ఉపాధ్యక్షుడు చెల్లు శ్రీనివాస్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ శంకరపు జయరాం,టిడిపి నాయకులు



పల్లెబాట కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల తెదేపా ఇంచార్జ్ మదనమోహన్

బాబుల్ రెడ్డి గారు, కావలి ఆంజనేయులు, బత్తినదేవేంద్ర రెడ్డి, మండ్ల రామాంజనేయులు,యాగంటి సుధీర్ కుమార్, గన్ మ్యాన్ రాజు,సర్పంచులు కేశవయ్య,లక్ష్మీనారాయణ, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, తుమ్మల మల్లికార్జున, సంజీవరాజు, ఐ టి డి పి అధ్యక్షుడు రౌతు శివశంకర్, పెండెం రామాంజనేయులు,మంద రంగయ్య,వట్టికాళ్ల నాగయ్య,వెంకటరమణ, మంద సోమశేఖర్ బాలకృష్ణ,గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ జె.వి.సంతోష్
## ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 134 ఫిర్యాదులు అందాయి





**నరసరావుపేట డిసెంబర్ 08 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట టౌన్ అరండల్ పేట నివాసి అయిన ఫిర్యాది టిఫిన్ బండి నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నట్లు, కొన్ని నెలల క్రితం ఫిర్యాది తమ్ముడు (బాబాయి కొడుకు) ఫిర్యాదుతో మంచి సత్సంబంధాలు, రాకపోకలు ఉండటంతో గతంలో ఫిర్యాది వద్ద ఉన్న కొన్ని బంగారు ఆభరణాలు(72 గ్రాములు) బ్యాంకులో పెట్టి కొంత డబ్బు అప్పుగా తీసుకుని కొన్ని నెలల తర్వాత అప్పుగా తీసుకున్న డబ్బులు చెల్లించి బంగారు ఆభరణాలు తిరిగి ఇచ్చినట్లు, ఇది గమనించిన ఫిర్యాది తమ్ముడు ఆయన భార్య ఇద్దరు ఒకరోజు ఫిర్యాది ఇంటికి వచ్చి మేము ఒక స్థలాన్ని కొనుగోలు చేయాలని అనుకుంటున్నాము. అది చాలా తక్కువ రేటుకు వస్తుంది. అక్కడ ఇల్లు కట్టుకుంటాము. కొంత డబ్బు తక్కువగా ఉంది కనుక ఫిర్యాది వద్ద ఉన్న బంగారం ఆభరణాలు ఇస్తే అవి తాకట్టు పెట్టి,డబ్బులు తీసుకొని స్థలాన్ని కొనుగోలు చేస్తాము. కొన్ని నెలల్లోనే తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు విడిపించి అప్పగిస్తామని నమ్మించినట్లు, దానికి గాను ఫిర్యాది మరియు ఫిర్యాది భర్త సరే అని ఒప్పుకొని ఎలాంటి కాగితాలు వ్రాసుకోకుండా కేవలం నోటి మాటలు నమ్మి వారి వద్ద ఉన్న బంగారు ఆభరణాలు (72 గ్రాముల బంగారం) వారికి అప్పగించినట్లు, ఆభరణాల విలువ ఇప్పటి మార్కెట్ రేటు ప్రకారం సుమారు పది లక్షల రూపాయలు ఉంటుందని, అదే ఫిర్యాది జీవనానికి ఆధారమని, ఫిర్యాది దగ్గర బంగారు వస్తువులు తీసుకున్న తర్వాత నుండి వారికి ఫోన్లు చేస్తే స్విచ్ ఆఫ్ వస్తున్నట్లు,కాగా వారు నరసరావుపేట లోని ప్రకాష్ నగర్ లో అద్దెకు ఉండే నివాసాలకు వెళ్లి విచారించగా వారు మకాం మార్చి వెళ్లిపోయినట్లు గా తెలుసుకున్నట్లు, ఎటు వెళ్లినారో ఇప్పటివరకు తెలియనందున వారి గురించి విచారించి తనకు న్యాయం చేయవలసిందిగా అడిషనల్ ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. నరసరావు పేట కు చెందిన ఫిర్యాది తన కూలి డబ్బులతో మార్గదర్శి నందు చిట్ వేసినట్లు,సదరు చిట్ తాలూకా 13,96,000/- రూపాయలు ఫిర్యాదు అకౌంట్ నందు జమ అయినట్లు, ఫిర్యాదుకు పరిచయస్తురాలు ఇంటికి వస్తూపోతూ ఉండగా చీటీ పాట తాలూకా డబ్బులు వచ్చాయని తెలిసి ఆమె ఫిర్యాది తో వేరే వారికి డబ్బులు ఇవ్వాలని, వారు ఒత్తిడి చేస్తున్నారని, వారికి చెల్లించే వడ్డీ ఇస్తాను అని సదరు డబ్బులు ఇవ్వమని ఫిర్యాది పరిచయస్తురాలు మరియు ఆమె భర్త ఫిర్యాది తో ప్రాధేయపడగా ఫిర్యాది తనకు తెలిసిన పరిచయస్తురాలు అనే నమ్మకంతో ఈ డబ్బులు మరియు ఆమె ఇంట్లో గల1,04,000/- రూపాయలు కలిపి 15 లక్షల రూపాయలు ఇచ్చినట్లు దానికి గాను షూరిటీగా ఆమె ఫిర్యాది కి ప్రోనోటు రాసి ఇచ్చి, దానికి షూరిటీ గా చెక్కు ఇచ్చినట్లు, అయితే సదరు పరిచయస్తురాలు ఫిర్యాది కు ఇచ్చిన ప్రోనోటు మీద ఒక రకంగా సంతకం పెడితే ఫిర్యాది కు ఇచ్చిన చెక్కు నందు ఒక రకంగా అనగా చెక్కు మరియు నోటు చెల్లకుండా సంతకాలు చేసినట్లు, ఆ తదుపరి ఫిర్యాది ఎన్నిసార్లు డబ్బులు అడిగినను డబ్బులు ఇవ్వకుండా ఆమె మరియు ఆమె భర్త ఇరువురు బెదిరింపులకు పాల్పడుతున్నందున అనుమానం వచ్చిన ఫిర్యాది తన వద్ద ఉన్న ప్రోనోటు మరియు చెక్కు చూపించగా ఆమె రకరకాలుగా సంతకాలు చేసినట్లుగా చెప్పి అవి చెల్లవని చెప్పినట్లు, సదరు విషయమై పరిచయస్తురాలిని మరియు ఆమె భర్తను అడగగా వారు ఫిర్యాదిని బెదిరిస్తూ మేము కావాలనే చెక్కులు, నోట్లు చెల్లకుండా నీకు సంతకాలు చేశామని, నీకు చేతనైనది చేసుకోమని, దిక్కున చోట చెప్పుకో అని తిట్టినట్లు,మంచి మాటలతో నమ్మించి, మోసగించి ఫిర్యాది వద్ద డబ్బులు తీసుకొని కావాలనే దురుద్దేశం పూర్వకంగా మోసగించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవలసిందిగా అడిషనల్ ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాది యలమంద గ్రామంలో నివసిస్తున్నట్లు, ఫిర్యాది కి ఇద్దరు సంతానము.వారిలో ఒక అబ్బాయికి 16 సం. ఫిర్యాది కుమారుడు మరియు అతని స్నేహితుడు కలిసి నరసరావుపేట కు వెళ్లి తిరిగి వస్తుండగా సుమారు 6:15 నిమిషాల సమయంలో యలమంద బైపాస్ రోడ్డు వద్ద ఫిర్యాది ఊరికి పోవు మార్జిన్ లో భారత్ పెట్రోల్ బంక్ మూల మీద ఫిర్యాది కుమారుడు మరియు తన స్నేహితుడు నిలుచుని ఉండగా AP 07 TM 5805 టిప్పర్



డ్రైవర్ అతి వేగంగా,అజాగ్రత్తగా, హారన్ కొట్టకుండా వచ్చి రోడ్డు పక్కన నిలబడి ఉన్న ఫిర్యాది కుమారుడిని గుద్దగా రక్త గాయం అయ్యి చనిపోగా నరసరావుపేట రూరల్ వారు కేసు నమోదు చేసినట్లు, RTO నరసరావుపేట ఆఫీస్ వారు MVI రిపోర్టు జారీ చేసినట్లు, సదరు కేసుని ఫిర్యాది నరసరావుపేట 13 వ అడిషనల్ డిస్టిక్ట్ కోర్ట్ నరసరావుపేట నందు కేస్ ఫైల్ చేసినట్లు, సదరు కేసు నందు ఇన్సూరెన్స్ కంపెనీ అయిన సుందరం జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, సదరు టిప్పర్ ఓనర్ ఇన్సూరెన్స్ ఉంది అని ఫిర్యాది కి, పోలీసు వారికి, ఆర్టీవో నరసరావుపేట వారికి ఇన్సూరెన్స్ కాపీ ఇచ్చినట్లు, ఫిర్యాది నరసరావుపేట కోర్టు నందు ఇన్సూరెన్స్ కంపెనీ వారిని రెస్పాండెంట్ 3, పార్టీగా జాయిన్ చేసినట్లు, శ్రీ కోర్టు వారు ట్రయల్ కండక్ట్ చేయగా సదరు ఇన్సూరెన్స్ ఫేక్ ఇన్సూరెన్స్ అని తేలగా ఫిర్యాది తిరుమల స్టోన్ క్రషర్స్ ఓనర్ కు ఫోన్ చేసి అడగగా దానికి మీకు చేతనైనది చేసుకో, ఇంకొకసారి ఫోన్ చేస్తే నిన్ను చంపుతాను అని బెదిరించినందుకు గాను ఫిర్యాది అడిషనల్ ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి,మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి ఎం.వెంకటరమణ పాల్గొన్నారు.

# రాజేంద్రప్రసాద్ మానవతా సేవలు వెలకట్టలేనివి: ప్రత్తిపాటి



- సీసీఎల్ వ్యవస్థాపకులు పట్టణంలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకానికి రూ.15 లక్షల విరాళమందించి తన ఉదారత చాటుకున్నారు
- మాజీమంత్రి ప్రత్తిపాటితో సమావేశమైన సీసీఎల్ సంస్థ వ్యవస్థాపకులు చల్లా రాజేంద్రప్రసాద్

**చిలకలూరిపేట డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్**

సీసీఎల్ ప్రొడక్ట్స్ వ్యవస్థాపకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త చల్లా రాజేంద్రప్రసాద్ నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న మానవతాసేవలు వెలకట్టలేనివని, వారి సహకారంతో పేదల జీవితాలు వృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. దిగ్గజ వ్యాపారవేత్త, సామాజిక సేవా తత్పరులు చల్లా రాజేంద్రప్రసాద్ .. తనను కలిసిన సందర్భంగా ప్రత్తిపాటి ఆయన్ని ఘనంగా సన్మానించారు. స్థానిక నివాసంలో ప్రత్తిపాటితో సమావేశమైన రాజేంద్రప్రసాద్ నియోజకవర్గ అభివృద్ధి.. ప్రభుత్వ పథకాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. పేట ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ఏర్పాటు, నిర్వహణలో రాజేంద్రప్రసాద్ తనవంతు చేయూత అందించినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి శ్రీమతి భువనేశ్వరి చేతులమీదుగా గతంలో ప్రారంభమైన తాగునీటి పథకం కోసం రూ.15లక్షల విరాళం అందించడం ద్వారా రాజేంద్రప్రసాద్ తన సేవా తత్పరతను చాటుకున్నారని, ఆయన దాతృత్వంతో ప్రజలకు మేలు జరిగిందన్నారు. రాజేంద్రప్రసాద్ మాదిరే ఉన్నతస్థానాల్లోని ప్రముఖులు, పారిశ్రామిక దిగ్గజాల్ని పేదల జీవితాల్లో వెలుగులు నింపే మహోన్నతులుగా మార్చాలనే సదాశయంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పీ-4కు శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి చెప్పారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీ (సీఎస్ఆర్) లో భాగంగా సంపన్నులు తమ సంపాదనలో ఎంతోకొంత పేదల అభ్యున్నతికి వినియోగించి, సమాజ ప్రగతికి తోడ్పాటు అందించాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు.



# హాస్యనటుడు బ్రహ్మానందం కు జీవితకాల పురస్కారం లక్ష రూపాయలు నగదు బహుమతి

**తెనాలి,డిసెంబరు 8,( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో )**

సినిమాలలో తనను చూడగానే జనం నవ్వుకునే అవకాశం దేవుడు తనకు ఇచ్చిన వరమని, సినీ హాస్యనటుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం అన్నారు. పట్టణానికి చెందిన బొల్లి ముంత శివరామకృష్ణ ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆధ్వర్యంలో తెనాలిలో రెండు రోజులుగా స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో తెలుగు సాహితి సాంస్కృతిక కార్యక్రమం ఆదివారం రాత్రి విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ చందు సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. జాతీయపురస్కార కార్యక్రమం లో బ్రహ్మానందం కు జీవితకాల పురస్కారం, లక్ష రూపాయల నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ తెనాలి అంటే తనకు ఎనలేని ప్రేమ అని, తన వివాహం కూడా స్థానిక వైకుంఠ వాసుని సన్నిధిలో జరిగిందని, అన్నారు. శ్రీరామనవమి వచ్చిందంటే, ఆకాశమంత పందిళ్లు వేసి, అంగరంగ వైభవంగా, పండుగ జరుపుకునే వారమని, పాత రోజులను గుర్తు చేసుకున్నారు. తనను ఆదరించి, ఇంత గొప్పగా సత్కరించిన ప్రతి ఒక్కరికి, పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అధ్యక్షత వహించిన విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ చందు సాంబశివరావు మాట్లాడుతూ, బ్రహ్మానందం కు గుంటూరు జిల్లా మీద ఉన్న మక్కువతో, కార్యక్రమానికి రావలసిందిగా కోరిన వెంటనే అంగీకరించారని, బ్రహ్మానందం హాస్యనటుడిగా, ప్రతి ఒక్కరి గుండెల్లో పదిలంగా నిలిచిపోయారని, ఆయనను తెనాలిలో సత్కరించుకోవడం, ఎంతో ఆనందదాయకమైన విషయమని, అన్నారు. కార్యక్రమంలో రంగస్థలం కళాకారుడు గుమ్మడి గోపాలకృష్ణ, తాహశీల్దార్ కె.వి. గోపాలకృష్ణ, పుర పాత్రికేయులు, పట్టణ ప్రముఖులు. అభిమానులు పాల్గొన్నారు.

# విద్యావిధానాల అమల్లో మంత్రి లోకేశ్ ప్రజాభిప్రాయానికి విలువ ఇస్తున్నారు : ప్రత్తిపాటి







- విద్యాబోధనతో పాటు, భోజనం.. యూనిఫామ్..పాఠశాలల ఆధునికీకరణలో ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులు.. విద్యార్థుల్ని భాగస్వాముల్ని చేసి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు.
- ఆడపిల్లల చదువు ఇంటికే వెలుగనే నిజాన్ని బాలికలు నిజం చేయాలి
- నియోజకవర్గ వ్యాప్తంగా పాఠశాలల అభివృద్ధికి రూ.6 కోట్లకుపైగా నిధుల కేటాయింపు.

**నాదెండ్ల డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్**

దేశ ప్రథమ పౌరురాలు, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఎంతో కష్టపడి ఆ స్థానానికి వచ్చారని, ఒక లక్ష్యంతో జీవితాన్ని కొనసాగించి, ఉన్నత స్థానాల్లో ఉన్న మహిళామూర్తులను బాలికలు ఆదర్శంగా తీసుకొని విద్యాభ్యాసం, ఉద్యోగ జీవితాల్ని కొనసాగించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో రూ.70 లక్షలతో నిర్మించ తలపెట్టిన నూతన తరగతి గదులకు ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు.. ముందుగా మహాత్మాగాంధీ, కస్తూర్బా గాంధీ, సావిత్రిబాయి పూలే, బీ.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులు అర్పించిన ప్రత్తిపాటి.. బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించిన వారిని, ఉపాధ్యా యుల్ని అభినందించారు. విద్యార్థినులు తమ ప్రతిభతో తయారుచేసిన వివిధ రకాల ఆవిష్కరణల్ని పరిశీలించి వారిని అభినందించిన అనంతరం ప్రత్తిపాటి సభను ఉద్దేశించి మాట్లాడారు.

### ప్రజల ఆలోచనలకి అనుగుణంగానే విద్యావిధానాలు..

రాష్ట్రంలోని బాల, బాలికలకు మెరుగైన విద్యాబోధన అందించాలన్న గొప్ప లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి లోకేశ్ ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. సబ్జెక్ట్ కు ఒక టీచర్ ఉండాలన్న నిర్ణయం లోకేశ్ దేనని, మరెవరూ ఆ విద్యాశాఖ నిర్వహించినా ఆది సాధ్యమయ్యేది కాదన్నారు. విద్యా ర్థులు ధరించే యూనిఫామ్ మొదలు, బోధనాంశాలు.. స్టడీ మెటీరియల్.. భోజనం.. ల్యాబ్ లు, కంప్యూటర్ బోధన వంటి వసతుల కల్పనలో లోకేశ్ ఉదారంగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యా వ్యవస్థకు సంబంధించి తీసుకునే ప్రతి నిర్ణయంపై మంత్రి లోకేశ్ ప్రజాభిప్రాయం తీసుకుంటున్నారని, వారి ఆలోచనలకి అనుగుణంగానే రాష్ట్రంలో బోధనావిధానాల్లో మార్పులు చేశారన్నారు. చిలకలూరిపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అభివృద్ధికి కూడా ప్రభుత్వం రూ.1.60లక్షలు కేటాయించిం దన్నారు. మొత్తం నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న పాఠశాలల అభివృద్ధికి దాదాపు రూ.6 కోట్లపైన నిధులు అందించారని ప్రత్తిపాటి తెలిపారు. విద్యతోనే పేదరికం.. సమాజ అంతరాలు తొలగిపోతాయని, ప్రాథమిక విద్యాభ్యాసంతో పాటు, పది, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించినప్పుడే ఉన్నత చదువలు తేలికవుతాయన్నారు. విద్యార్థుల అవసరాల్లో అతి ముఖ్యమైన ఆటస్థలం కేటాయింపుపై కూడా త్వరలోనే దృష్టి పెడతామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. ఆడపిల్లల చదువు ఇంటికే వెలుగనే నిజాన్ని బాలికలు నిజం చేయాలన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులందరి చదువులు పూర్తయ్యేనాటికి వారికి అవసరమైన ఉద్యోగాలు వారికై ఎదురు చూసేలా కూటమిప్రభుత్వం పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు నెల్లూరి హరిబాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ మాధవి లత, ఎంఈవో నారాయణ రెడ్డి, కూటమి నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- పీజీఆర్ఎస్ సమీక్షలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- సోమవారం నాటి పీజీఆర్ఎస్ కు ప్రజల నుంచి 292 వినతులు








**విశాఖపట్టణం, లక్ష్యం ప్రతినిధి డిసెంబర్ 08 :**

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై సమీక్షించిన ఆయన వివిధ అంశాల్లో అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని, సమస్యల శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకే సమస్యపై పదేపదే ఫిర్యాదులు వస్తే ఇక నుంచి ఉపేక్షించేది లేదని కలెక్టర్ ఈ సందర్భంగా తేల్చిచెప్పారు. నిర్ణీత సమయంలో ఫిర్యాదుపై చర్య తీసుకోవాలన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే అర్జీదారునికి ఎందుకు పరిష్కారం కాలేదో సహేతుక కారణాలతో వివరించాలని చెప్పారు. సీఎంవో గ్రీవెన్స్ పై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆడిట్ బృందాలు కీలకంగా వ్యవహరించాలని సూచించారు. వివిధ సమస్యలపై 292 వినతులుసోమవారం కలెక్టరేట్లో జరిగిన పీజీఆర్ఎస్ కు ప్రజలు వివిధ సమస్యలపై 292 వినతులు సమర్పించారు. వాటిలో రెవెన్యూ విభాగానికి చెందినవి 108 ఉండగా, జీవీఎంసీ 83, పోలీస్ విభాగానికి సంబంధించినవి 18, ఇతర విభాగాలకు చెందినవి 83 ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, ఏడీసీ వర్మ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అన్ని విభాగాల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పల్నాడులో అమృత ఆరోగ్య పథకం ప్రారంభం

**45 మంది అనాథ పిల్లలకు 'అమృత ఆరోగ్యశ్రీ' కార్డులను అందజేత**



**నరసరావుపేట డిసెంబర్ 08 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అనాథలు, నిరాశ్రయులకు ఉచిత వైద్య సేవలు అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అమృత ఆరోగ్య పథకం' (డా. ఎన్.టీ.ఆర్. వైద్య సేవ పథకం)ను విస్తరించారు. సోమవారం జిల్లాలోని శిశు గృహ సంరక్షణ కేంద్రాల్లో (చైల్డ్ కేర్ సెంటర్లు) ఉంటున్న 45 మంది అనాథ పిల్లలకు 'అమృత ఆరోగ్యశ్రీ' కార్డులను అందజేశారు.ప్రధాన వివరాలుడాక్టర్ ఎన్.టీ.ఆర్. వైద్య సేవ పథకం (ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన ఆరోగ్య బీమా పథకం)ను 'అమృత ఆరోగ్య పథకం'గా పునర్నామకరణ చేసి, అనాథలు, నిరాశ్రయులు, వృద్ధులు, దివ్యాంగులు వంటి అణగారిన వర్గాలకు విస్తరించారు. ఈ కార్డులతో ప్రతి బెనిఫిషియరీకి సంవత్సరానికి రూ. 2.50 లక్షల వరకు ఉచిత చికిత్స అందుబాటులోకి వస్తుంది. ఇది 1,500కి పైగా వైద్య పరీక్షలు, శస్త్రచికిత్సలు, క్యాన్సర్ చికిత్స, కిడ్నీ లేదా గుండె సంబంధిత సమస్యలకు వర్తిస్తుంది. జిల్లా స్థాయి లో పల్నాడు జిల్లాలో ఈ పథకం అమలుకు మొదటి దశగా, శిశు గృహాల్లో ఉంటున్న 45 మంది అనాథ పిల్లలకు కార్డులు పంపిణీ చేశారు. ఈ పిల్లలు వివిధ చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, గురుకులాలు, శిశు సంరక్షణ కేంద్రాల నుంచి ఎంపిక చేయబడ్డారు. కలెక్టర్ కృతికా శుక్లా పిల్లలతో మాట్లాడుతూ ప్రభుత్వం వారి ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుకు పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు.అక్టోబర్ 8, 2025న ప్రకటించినట్లుగా రాష్ట్రవ్యాప్తంగా 1,113 మంది అధికారులకు (ప్రస్తుతం 2,812 మంది బెనిఫిషియరీలతో) ఈ పథకం విస్తరణ జరుగుతోంది. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'పేదలకు పాలిటిక్స్ కాదు, పాలసీస్' అనే సంకల్పంలో భాగం. ఇప్పటికే రాష్ట్రంలో 3 కోట్ల మందికి పైగా ఆరోగ్యశ్రీ కవరేజ్ ఉంది.ప్రయోజనాలుఉచిత చికిత్స అమలు అవుతుంది. ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రూ. 2.50 లక్షల వరకు కవరేజ్ చేస్తుంది. గుండె, క్యాన్సర్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్, న్యూరో సర్జరీలు మొదలైనవి ఉన్నాయి. ఆధార్, రేషన్ కార్డ్ ఆధారంగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు.ఈ పథకం అమలుతో పల్నాడు జిల్లాలోని అనాథ పిల్లలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే అవకాశం తగ్గుతుందని, వారి భవిష్యత్తు మెరుగ్గా ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

# అభివృద్ధిలో సంపన్నుల భాగస్వామ్యంతో.. ఉత్తమ ఫలితాలు : ప్రత్తిపాటి





- పేదల అభ్యున్నతితో పాటు. అభివృద్ధి కార్యక్రమాల్లోనూ సంపన్నులు భాగస్వాములు కావాలి.
- ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సంస్థ సభ్యులు, కూటమినాయకులతో కలిసి మొక్కలు నాటిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట డిసెంబర్ 8 లక్ష్యం న్యూస్**

ప్రభుత్వం.. ప్రజలు.. స్వచ్ఛంద సంస్థల సహకారంతో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లోనూ సంపన్నులు భాగస్వాములు కావాలని , పేదల జీవితాల్ని నిలబెట్ట డంతో పాటు...సమాజనిర్మాణంలోనూ వారు తమదైన ముద్ర వేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో కీ.శే.పమిడి శేషమ్మ వర్ధంతి సందర్భంగా ప్రముఖ వైద్యురాలు కందిమళ్ల జయమ్మ సహకారంతో మురికిపూడి గ్రామ ఆశ్రమంలో సోమవారం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా ఆర్గనైజేషన్ సభ్యులు.. కూటమినాయకులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం ఒయాసిస్ ఆధ్వర్యంలో 3 ఎకరాల్లో నిర్మిస్తున్న ప్రహరీ గోడను పరిశీలించిన ప్రత్తిపాటి తర్వాత సభను ఉద్దేశించి ప్రసంగించారు. పేదల సంక్షేమంతో పాటు.. సమాజాభివృద్ధిలోనూ సంపన్నులు భాగస్వాములు కావాలని, అప్పుడే ముఖ్యమంత్రి చంద్రబాబు మానసపుత్రికైన పీ-4 పథకానికి సార్థకత చేకూరుతుందని ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గం నుంచి దేశ, విదేశాల్లో స్థిరపడిన వారిని సంప్రదించి, వారి భాగస్వామ్యంతో గ్రామాల రూపు రేఖలు మార్చేదిశగా కూటమిశ్రేణులు కార్యాచరణ రూపొందించాలన్నారు.మన ఆలోచనలు..ఆచరణల్లో చిత్తశు ద్ధి ఉంటే దాతలు కచ్చితంగా చేయూత అందిస్తారని, వారిని ఆ దిశగా ఒప్పించడమే ప్రధానమని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఒయాసిస్ అధ్యక్షురాలు కందిమల్ల జయమ్మ, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మద్దూరి వీర రెడ్డి, గట్టినేని రమేష్ , కరణం విజయ, దండా గోపి, కందిమల్ల నారాయణ మూర్తి, పి. రమాదేవి, కోలా విజయ లక్ష్మి, ఒయాసిస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా కొనసాగుతున్న కనకమహాలక్ష్మీ అమ్మ వారి మార్గశిర మాసోత్సవాలు



**విశాఖపట్నం డిసెంబరు 08.(లక్ష్యం న్యూస్)** గత నెల 21.12.2025 ప్రారంభమైన మార్గశిరమాసోత్సవములు సందర్భంగా నేడు (08.12.2025 ) అమ్మ వారికిశ్రీచక్రనవావర్నార్చన, లక్ష్మీహెూమం, వేదపారాయణ, సప్తశతీ పారాయణ, మహావిద్యాపారాయణ, పూర్ణాహుతి నిర్వహించుట జరిగినది.భక్తుల సౌకర్యార్థం మార్గశిరమాసం సందర్భంగా 21-11-2025 నుండి తేది.19-12-2025 వరకు అష్టదళ పద్మారాధన, సహస్ర తులసి పూజ, అయుష్ హెూమం, లక్ష కుంకుమార్చన మరియు కుంకుమ పూజలు నిలుపుదల చేయడమైనది.శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు తేది. 19-12-2025 వరకు నిర్వహించబోవు





మార్గశిరమాసోత్సవములు సందర్భంగా మార్గశిరమాసోత్సవము సేవలు అనగా మార్గశిర పంచామృతాభిషేకం లక్ష్మీవారం రూ.10,000/-, మార్గశిర లక్ష్మీవారం మినహా మిగతా రోజులలో పంచామృతాభిషేకం రూ.3,000/-, మార్గశిర లక్ష్మీవారం మినహా మిగతా రోజులలో శ్రీరాభిషేకం రూ. 1,116/- మరియు మార్గశిర విశిష్ట దర్శనము టిక్కెటు రూ.500/- ముందుగా ఆన్ లైన్ వెబ్ సైట్ %ఓఓఓ.ఖజ్వఎజూశ్రీవం.శీతీస్త్ర ,%వాట్స్ అప్ నెం. 9552300009 ద్వారా బుక్ చేసుకొనవచ్చునని తెలియ జేయడమైనది.

సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా నేటి సాయంత్రం నుండి 8.00 గంటల వరకు భజన కార్యక్రమాలు, కూచిపూడి నృత్యం నిర్వహించుట జరిగినది.హుండీల లెక్కింపుశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో 40 రోజులకు అనగా తేది.29-10-2025 నుండి తేది. 08-12-2025 వరకు హుండీలలో వచ్చిన నగదు, బంగారం, వెండి మొదలగు కానుకలు ఈ రోజు లెక్కించడమైనది.శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం లో హుండీ లలో వచ్చిన నగదు రూ. 67,78,784/- లు. అంతేకాకుండా భక్తులుశ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారికి బంగారం ,వెండి, ఇతర దేశాల నగదు కూడా సమర్పించారుహుండీల లెక్కింపు కార్యక్రమంలో ఉపకమీషనరు %ు% కార్యనిర్వాహణాధికారిణి కె. శోభారాణి , టి. అన్నపూర్ణ, జిల్లా దేవదాయశాఖ అధికారి మరియు శ్రీ ఎం. శ్రీదర్, ఇన్స్పెక్టర్, దేవదాయశాఖ, విశాఖపట్నం, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు ఆలయ సహాయ కార్యనిర్వాహణ ఆధికారులు ఎన్.ఆనంద్ కుమార్, కె. రాజేంద్ర కుమార్, పర్యవేక్షకులు, ఎస్. కనకరాజు, కె. పద్మజ డి.రాజు, మేనేజర్, (యునియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్, విశాఖపట్నం), వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు శ్రీ హరి సేవ, గోపాలపట్నం సభ్యులు ,దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.భక్తుల సౌకర్యార్థం శ్రీ అమ్మవారి దర్శనమునకు విచ్చేయు భక్తులకు నగదు రహిత దర్శన టిక్కెట్లు కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ద్వారా %ూూ% మెషీన్లు ఏర్పాటు చేయుట జరిగినది. ఈ అవకాశమును భక్తులు వినియోగించుకొనమనవి. దేవస్థానం వారు ఏర్పాటు చేసిన కౌంటర్ల నందు మాత్రమే దర్శన టిక్కెట్లు కొనుగోలు చేయవలెను అని తెలిపారు

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO

# రూ అర్బన్ గ్రామపంచాయతీగా కొల్లిపర...!

**కొల్లిపర నవంబర్ 08 (లక్ష్యం న్యూస్)**
మండలంలోని కొల్లిపర పంచాయతీ రూ అర్బన్ పంచాయతీగా ఎన్నికైంది. జనాభా ప్రాతిపదికన రాష్ట్రంలో 359 పంచాయతీలను రూ అర్బన్ పంచాయతీలుగా గుర్తించగా అందులో మన కొల్లిపర పంచాయతీ ఒకటి ఉన్నది. కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీరాజ్ వ్యవస్థలు ప్రక్షాళనకు నడుం బిగించింది. దీనిలో భాగంగా రాష్ట్రంలో 13,351 గ్రామపంచాయతీలను నాలుగు కేటగిరీలుగా విభజించింది. గతంలో ఉన్న క్లస్టర్ వ్యవస్థను రద్దుచేసి 13,351 గ్రామపంచాయతీలను స్వతంత్ర




గ్రామపంచాయతీలుగా మార్చే ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇక మన కొల్లిపర మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉండగా కొల్లిపరను రూ అర్బన్ గ్రామపంచాయతీగా ఎంపిటి చేశారు. మన మండలంలో ఉన్న కొన్ని పంచాయతీలలో గ్రేడ్ – 1 పంచాయతీల క్రింద వల్లభాపురం, మున్నంగి, అత్తోట, తూములూరు పంచాయతీలను ఎంపిక చేశారు. గ్రేడ్ – 2 క్రింద దావులూరు, చక్రాయపాలెం పంచాయతీలను ఎంపిక చేశారు. మిగిలిన 13 గ్రామ పంచాయతీలు గ్రేడ్ – 3 క్రిందకి ఎంపిక చేశారు. ఇకపై పంచాయతీలో ఉన్న పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు(PDO)గా పేర్కొంటారు.

# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు







## ఆడపిల్లని ఎదగనిద్దాం చదవనిదం
## విలేజ్/వార్డు చైల్డ్ వెల్ఫేర్ & ప్రొటెక్షన్ కమిటీ

**నరసరావుపేట నవంబర్ 08 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా స్త్రీ మరియు బాలల సంక్షేమ & సాధికారత అధికారి ఉమా రాణి ఆదేశాల మేరకు చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కాంత కుమారి ఆధ్వర్యంలో నీడ్స్ సొసైటీ వారి సహకారంతో నరసరావుపేట మండలం ములకలూరు, పెద్దారెడ్డి పాలెం గ్రామాల్లో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేదం చట్టం – 2006 (పిసిఎంఎ) ప్రకారం 18 సం?ల వయసు దాటని బాలిక, 21 సం?ల వయస్సు దాటని యువకులకు వివాహం చేయడం చట్ట రిత్యా నేరం అంతకంటే చిన్న వయసులో వివాహం జరిపించిన ఎడల వారికి ఈ విధంగా జరిమానా విధిస్తారు 2 సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా విధిస్తారు. ఈ బాల్య వివాహానికి ఎవరెవరు శిక్ష అర్హులు పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు, తల్లిదండ్రులు, సంరక్షకులు పురోహితులు, పాస్టర్లు, మాజీలు, బాల్య వివాహానికి హాజరైన వారందరూ బాల్య వివాహాలకు మద్దతు పలికిన నాయకులు, పెద్దలు, బాల్య వివాహం కుదిరిన వ్యక్తులు సంస్థలు,మధ్యవర్తులు వీడియోగ్రాఫర్లు, వంటవారు,టెంట్ హౌస్ వారు, కళ్యాణ మండపాల నిర్వాహకులు వీరందరూ శిక్ష అర్హులు అని తెలిపారు. చిన్న వయసులో వివాహం చేయటం వల్ల ఆడపిల్లలకు కలిగే అనారోగ్యాల, కాన్పు సమయంలో జరిగే ఎటువంటి మార్పుల గురించి మానసిక ఎదుగుదల లేకపోవడం ఏమిటి అంశాలపై క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమం లో పెద్దరెడ్డిపాలెం సర్పంచ్ రామారావు, ములకలూరి సర్పంచ్ రత్న కుమారి, అంగనవాడి టీచర్స్ కే.అరుణ, జ్యోతి, ధరలమ్మ, సిహెచ్. మాధవి, జ్యోతిలక్ష్మి, హేల్దా ఫ్లోరెన్స్, షేక్ నాసర్ బి, సచివాలయం సిబ్బంది విఆర్ఓ చంద్రమౌళి, రామకృష్ణ, వీఆర్ఏ కోటేశ్వరరావు, ఎం ఎస్ కె నీలిమ, అనూష, న్యూ ఎడ్యుకేషనల్ అంటే ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ సోషల్ వర్కర్స్ ప్రేమ్ కుమార్,శంకర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# నందిగామలో ఎవరి లైసెన్స్ కూడా రద్దు కాలేదు

**నందిగామ నవంబర్ 8 లక్ష్యం న్యూస్**
సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవం దయచేసి తప్పుడు ప్రచారాలు చేయవద్దు
మాపై తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలకు క్రిమినల్ కేసులకు బాధితులు అవుతారు నందిగామ పట్టణం అలేఖ్య ప్లానర్స్ యజమాని మాట్లాడుతూ నందిగామలో సోషల్ మీడియాలో మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, మా లైసెన్స్ ని రద్దు చేయలేదని, కావాలని కొంతమంది పనిగట్టుకొని మాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, మాకు జులై నెలలో 2025 న కేవలం నోటీసు మాత్రమే ఇచ్చారని దానికి నేను వివరణ ఇచ్చానని నేను నందిగామ పురపాలక సంఘ పరిధిలో 2018 నుండి LTP గా కొనసాగుచున్నా ఎప్పుడు ఇలాంటి ఆరోపణ ఎదుర్కొనలేదు. ఇది పూర్తిగా నిరాధారం, వాస్తవ విరుద్ధం. LTP గా నా కార్యకలాపం




కేవలం యజమానితో మాత్రమే సంబందించినది. భవన నిర్మాణ ప్లానులు సమర్పించు ప్రక్రియ పూర్తిగా ఆన్ లైన్ పద్ధతి అయినందున నిర్దేశిత నియమ నిబంధనలకు లోబడి సమర్పించిన ప్లాన్లు, తదుపరి దశలో స్థానిక సంస్థ నుండి పూర్తి స్థాయిలో పరిశీలన చేసిన పిమ్మట మాత్రమే సదరు ప్లాను ధృవీకరించబడుచున్నది తెలియపరిచారు.నా ఒక్కడికే కాదు నోటీసులు ఇంకో ఇద్దరికి ఇచ్చారని జీవి ప్రవీణ్ కుమార్( అలియాస్ కే కే ప్లానర్స్) మరొకరు పివి ప్రసాద్ కానీ కేవలం కక్షపూరితంగా నా లైసెన్స్ రద్దయిందని సోషల్ మీడియాలో ప్రచారం కొంతమంది పనిగట్టుకుని చేస్తున్నారని వారిపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని, మాపై దుష్ప్రచారం చేస్తున్న వారిపై కఠినంగా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. 2018లో కేకే ప్లానర్స్ రద్దయిందని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.ఇకపై మాపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన వారిపై పోలీసులు ఆశ్రయించి కఠిన చర్యలు ఉంటాయని అలేఖ్య ప్లానర్స్ యజమాని తెలిపారు

# ఘనంగా శ్రీ కనకదాసు జయంతి ఉత్సవములు

**గుంటూరు, నవంబరు8(లక్ష్యంన్యూస్):**
శనివారం స్థానిక రాజా గారి తోటలోని బిసి స్టడీ సర్కిల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో "భారతీయ తత్వవేత్త, సంగీతకారుడు, కవి" శ్రీ భక్త కనకదాసు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ కనకదాసు చిత్ర పటానికి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సాధికారత అధికారి మయూరి, రాష్ట్ర గౌడ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ శైలజ, రాష్ట్ర నాయి బ్రహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధరరావు, రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ దేవుళ్ళ మల్లికార్జునరావు, కురుబ కుల సంక్షేమ సంఘం నాయకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సాధికారత అధికారి మయూరి మాట్లాడుతూ శ్రీ భక్త కనకదాసు గొప్ప భక్తుడు, ఆధునిక కవి, సామాజిక తత్వవేత్త, సంగీతకారుడు, స్వరకర్త అన్నారు.



తత్వజ్ఞానాన్ని పామరులకు అర్ధమయ్యేలా సంగీత సాహిత్యాలతో కూర్చి అందించేందుకు తన జీవితాన్ని అంకితం చేశారని వివరించారు. సంస్కర్త, హరిదాస పరంపరకు ప్రతీక అయిన శ్రీ భక్త కనకదాసు జయంతిని ప్రభుత్వ పండగగా రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా ఘనంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. కురుబ కుల సంక్షేమ సంఘం నాయకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీ కనకదాసు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. శ్రీ కనకదాసు16వ శతాబ్దపు తత్వవేత్తగా ద్వైత వేదాంత సమాజోద్ధరణకు కృషి చేసి, సాహిత్యం-సంగీతం ద్వారా సమానత్వ సందేశాన్ని ప్రజల్లోకి చేర్చారని కొనియాడారు. ప్రభుత్వం కురుబ కుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అసిస్టెంట్ అధికారి భవాని, కురుబ కుల సంక్షేమ సంఘం నాయకులు లంబు రామాంజనేయులు, బుడ్డా వీరయ్య, ధనసిరి శివశంకరరావు, బుడ్డా వీరమల్లేశ్వరరావు, బక్కా శ్రీనివాసరావు, మర్రి సత్యనారాయణ, బక్కా ఉమామహేశ్వరరావు, పారె వెంకట నాగరాజు, బీసీ నాయకులు వి శ్రీనివాసరావు, గీతలక్ష్మీ, బక్కా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ భవన్ కార్యాలయం ప్రారంభం

**గుంటూరు నవంబర్ 8 లక్ష్యం న్యూస్**
రాష్ట్రంలోని మాదిగ బిడ్డల ఉజ్వల భవిష్యత్తు కోసం మాదిగ భవన్ నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నట్లు ఎమ్మెల్యే రామాంజనేయులు ప్రకటించారు.అమరావతి రోడ్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మాదిగ భవన్ కార్యాలయంశనివారం ప్రారంభించారు .మాదిగ భవన్ నిర్మాణ కమిటీ సభ్యులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. సమావేశానికి శాలెం రాజు అధ్యక్షత వహించారు .ఈ సందర్భంగా మాదిగ భవన్ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు ,ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడారు .రాష్ట్రంలోని మాదిగ వర్గీయుల విద్య, ఉద్యోగ ,వైద్య ,ఉపాధి కల్పనకు కేంద్రంగా ,నగరంలో మాదిగ భవన్ నిర్మాణానికి కార్యాచరణ చేపట్టామన్నారు. రెండు సంవత్సరాల్లో నగరం మధ్యలోనే భవన నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. అందుకు రాష్ట్రంలోని ఉన్నత స్థానాల్లో ఉన్న మాదిగ వర్గీయులతో పాటు, ప్రజాప్రతినిధులు కూడా భవన నిర్మాణానికి తమ వంతు చేయూతనివ్వాలని కోరారు .ప్రభుత్వం కూడా తన వంతుచేయూత అందేలా తాను చర్యలు తీసుకుంటానని అన్నారు. మాదిగలు విద్యాపరంగా, ఉద్యోగ పరంగా ఏబిసిడి వర్గీకరణతో భారీ లబ్ధి పొందుతున్నారని అన్నారు. భవిష్యత్తులో రాజధాని నగరానికి వచ్చే మాదిగ వర్గీయుల కోసం, మాదిగ విద్యార్థుల విద్యా వసతి కోసం ఆహారవసతికోసం, శిక్షణ , కోసం మాదిగ భవన్ భవన్ ను తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే




రామాంజనేయులు వివరించారు.

## వాట్సాప్‌లోనే పౌరసేవలు - మనమిత్రను వినియోగించండి

**గుంటూరు నవంబర్ 8 (లక్ష్యం న్యూస్ )**
ప్రజల చేతిలో ప్రభుత్వం అనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర పేరుతో తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009 ను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలందరూ తమ మొబైల్ ఫోన్లలో వినియోగించుకోవాలని ఎమ్మెల్యే మాధవి సూచించారు.అందుకు అనుగుణంగా సచివాలయ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.కూటమి ప్రభుత్వం వేగవంతంగా పౌర సేవలను అందిస్తోందని, మన మిత్ర యాప్ ద్వారా "ప్రజల చేతిలో ప్రభుత్వం" అనే భావనను సాకారం చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.యువగళం పాదయాత్రలో నారా లోకేష్ గారు "బటన్ నొక్కితే పౌర సేవలు అందిస్తాను" అని ఇచ్చిన హామీని అమలు చేస్తూ వాట్సాప్ ద్వారా పౌర సేవలు అందుబాటులోకి వచ్చాయని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారుఇకనైనా మున్సిపల్ అధికారులు ప్రజల్లో మన మిత్ర సేవలపై విస్తృత అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు.



## వారాది రియల్ ఎస్టేట్ అట్లా కృష్ణారావు చేతుల మీదుగా వి ఆర్ టు గెదర్ సంస్థ ఆధ్వర్యంలో 15000 రూపాయలు నిత్యవసర సరుకులు పంపిణీ.



**లక్ష్యం న్యూస్ (నాయుడుపేట ) నవంబర్-08**
తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణం పరిధిలోని తుమ్మూరు దేశమ్మగుంట గిరిజనుల వాసులకు అట్ల కృష్ణారావు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గిరిజనులకు ఎక్కడైనా ఎటువంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని చెప్పారు. శనివారం ఆయన సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు బియ్యం కూరగాయలు అందజేశారు. వి ఆర్ టు గెదర్ సంస్థ ద్వారామరికొన్ని సహాయ కార్యక్రమాలు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ టు గెదర్ సభ్యులు సుబ్బు,అయ్యప్ప,రోహిణి,సతీష్,సిద్దు వరద,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని శివనాథ్ ను కలిసిన టాలీవుడ్ అగ్ర నిర్మాత సి.అశ్వినీదత్



**విజయవాడ లక్ష్యం న్యూస్ నవంబర్ 8**
వైజయంతీ మూవీస్ అధినేత, ప్రముఖ నిర్మాత చలసాని అశ్వినీదత్ శనివారం ఎంపీ కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ కి విచ్చేసిన నిర్మాత సి.అశ్వినీదత్ కు ఎంపీ కేశినేని శివనాథ్ సాదర స్వాగతం పలికారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఛాంబర్ లో వున్న టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి బుద్దా వెంకన్నలను కూడా నిర్మాత సి.అశ్వినీదత్ కలవటం జరిగింది. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపీ కేశినేని శివనాథ్ చేస్తున్న కృషిని నిర్మాత సి.అశ్వినీదత్ అభినందించారు. ఏసీఏ అధ్యక్షుడిగా రాష్ట్రంలో క్రికెట్ రంగం అభివృద్ధి కోసం కేశినేని శివనాథ్ ఎనలేని సేవలు అందిస్తున్నారని కొనియాడారు. అనంతరం వీరంతా కలిసి సరదాగా కాసేపు రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చించుకున్నారు.

## ఆటోనగర్లో ఎలక్ట్రికల్ వాహన షోరూం సింపుల్ ప్రారంభం

**గుంటూరు నవంబర్ 8 (లక్ష్యం న్యూస్)**
పెట్రోల్ ,డీజిల్ స్థానంలో ఎలక్ట్రికల్ వాహనాలను వాడి, పర్యావరణాన్ని ,పొదుపును పెంపొందించుకోవచ్చు అని ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ సూచించారు. ఆటోనగర్లో ఎలక్ట్రికల్ వాహన షోరూం సింపుల్ ను ,ఆర్గనైజర్ ప్రణీత్ తోకలిసి శనివారం లాంఛనంగా ప్రారంభించారు. షోరూం లోని వివిధ ఎలక్ట్రికల్ వాహనాలను




పరిశీలించారు. వివిధ మోడల్స్ తోఉన్న వాహనాలను తిలకించారు. వాహనాయుల యొక్క విశిష్టతలను అడిగి తెలుసుకున్నారు .నిర్వహణ వ్యయాన్ని తెలుసుకున్నారు. నిర్వాహకులను అభినందించారు .ఈ సందర్భంగా నసీర్ అహ్మద్ మాట్లాడారు. పర్యావరణానికి హాని చేయని ఎలక్ట్రికల్ వాహనాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. తద్వారా వినియోగ కర్చులు, నిర్వహణ ఖర్చులు 80 శాతం తగ్గిపోతాయని అన్నారు. భవిష్యత్తు అంతా ఎలక్ట్రానిక్ రంగాన్దేనని నసీర్ వివరించారు.

## క్రీడల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**నరసరావుపేట రొంపిచర్ల మండలం నవంబర్ 08 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం విప్పర్లరెడ్డి పాలెం గ్రామంలోని పి.ఎం.శ్రీ. ఏ.పీ. మోడల్ స్కూల్ నందు చదువుతున్న విద్యార్థులు ఆటల్లో సత్తా చాటారు. అండర్ 14 విభాగంలో కబడ్డీలో పల్నాడు డివిజన్ స్థాయిల్లో నెగ్గి, జిల్లా స్థాయిలో సత్తా చాటి, రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థి టి.అహరోను, అదేవిధంగా అండర్ 14 కబడ్డీలో డివిజన్ స్థాయిలో నెగ్గి, జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థి యస్.అఖిల్ రెడ్డి, చెస్ లో డివిజన్ స్థాయిలోనెగ్గి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థిని యల్.శాంభవి, అండర్ 17 విభాగంలో జావిలిన్ త్రో లో డివిజన్ స్థాయిలో నెగ్గి,జిల్లా స్థాయిలో సత్తా చాటి, స్టేట్ స్థాయికి ఎంపికైన జి.వేణుమాధవ్, అండర్ 14 విభాగంలో కబడ్డి పురుష విభాగంలో డివిజన్ స్థాయిలో నెగ్గి, జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఎం.విజయకుమార్, డి.శ్రీను, ఓ. విజయ్, ఆర్.నాగరాజు, అదేవిధంగా అండర్ 17 కబడ్డీ మహిళా విభాగంలో డివిజన్ స్థాయిలో నెగ్గి, జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు కే.జేస్సి, ఎం. హయత్మాదేవి, కే.ఝాన్సీరాణి, ఆర్.విష్ణు ప్రియ విద్యార్థులు మోడల్ స్కూల్ వాళ్ళు అవడంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవి నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, క్రమశిక్షణతో మెలిగే విద్యార్థులు క్రీడల్లో రాణించగలరని, ఆటల ద్వారా గెలుపొందిన విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలలో ముందస్తు అవకాశాలు పొందగలరని, వారి జూనియర్ విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కాగలరని, యువత అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని తెలియజేశారు.పిల్లలకు ఆటల్లో శిక్షణ ఇచ్చిన పిడి వీరాంజనేయులు ని అభినందించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్.ఎం.సి.చైర్మన్ ప్రిన్సిపల్, మరియు పి.డి. సార్ కృషిని ప్రశంసించారు.

## నకరకల్లులో పురుగుమందులు,ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీలు



తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు

**నకరికల్లు,నవంబర్ 8(లక్ష్యం న్యూస్):**
నకరికల్లు మండలంలోని నకరికల్లులో అకస్మికంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు పురుగుమందులు మరియు ఎరువుల దుకాణాల తనిఖీ చేయడం జరిగింది . ఈ తనిఖీల్లో భాగంగా సోర్స్ ఆఫ్ సప్లై, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్,ఐఎఫ్ఎంఎస్ మిషన్, స్టాక్ రిపోర్టులను తనిఖీ చేయడం జరిగింది. డీలర్లు రైతులకు అమ్ముతున్నటువంటి పురుగుమందుల నాణ్యత విషయంలో ఎటువంటి అనుమానాలు ఉన్నా, పురుగు మందుల డబ్బాలపై లేదా పురుగుమందుల ప్యాకెట్లపై ఉన్నటువంటి క్యూఆర్ కోడ్లను స్కాన్ చేయాలని లేదా మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు రూపంలో తెలియపరచాలని రైతులకు తెలియజేయడం జరిగింది. డీలర్లు పురుగుమందులు కానీ,ఎరువులు కానీ ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్ వద్ద నుండి మాత్రమే కొనుగోలు చేయాలని, లేనియెడల సంబంధిత దుకాణాదారులపై పురుగుమందుల చట్టం1968 మరియు ఎఫ్ సి ఓ 1985 చట్ట ప్రకారం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవటమే కాకుండా వారి లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. దేవదాసు,గ్రామ వ్యవసాయ సహాయకులు వై.ప్రభాకర్ పాల్గొన్నారు.

# 10, 11 తేదీల్లో గుంటూరులో జాతీయ స్థాయి సదస్సు

**గుంటూరు, నవంబరు 8(లక్ష్యం న్యూస్ )**
గుంటూరులో జాతీయ స్థాయి సదస్సు 10, 11 తేదీల్లో రెండు రోజుల పాటు జరుగుతుందని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ తెలిపారు. గుంటూరు గ్రామీణ మండలం వెంగళాయపాలెంలో ఈ నెల11వ తేదీన జరగనున్న వాటర్ షెడ్ మహోత్సవ్ ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీ రాజ్ సంచాలకులు మైలపల్లి కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ సి.పి.రెడ్డి, గ్రామీణ అభివృద్ధి శాఖ వాటర్ షెడ్ విభాగం సంచాలకులు వై.వి.కె. షణ్ముఖ కుమార్ లతో కలిసి శనివారం కేంద్ర సహాయ మంత్రి పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతీయ సదస్సు గుంటూరులో జరగడం గొప్ప అవకాశం అన్నారు. దీనిని ఒక అవకాశంగా తీసుకుని గుంటూరు పేరు



ప్రతిష్టలు మారుమ్రోగే విధంగా ప్రతి ఒక్కరూఅంకితభావంతో పనిచేయాలని కోరారు. ప్రతి అంశంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలోకేంద్రగ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన 130 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి వాటర్ షెడ్ – పిఎంకేఎస్ వై జాతీయ సదస్సు (వాటర్ షెడ్ మహోత్సవ్) రెండు రోజుల పాటు – నవంబరు 10, 11 తేదీల్లో గుంటూరులో జరుగుతుందని ఆయన చెప్పారు. మొదటి రోజు గుంటూరులో ఐటిసి హోటల్లో ప్రారంభ కార్యక్రమం జరుగుతుందన్నారు. రెండవ రోజు వెంగళాయపాలెంలో జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, అదనపు ఎస్పీ రమణ మూర్తి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, తహసిల్దార్ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువులను గుర్తించాలి..

**గుంటూరు, నవంబరు 8 (లక్ష్యం న్యూస్)**
ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులలో భాగంగా జిల్లాలో పెద్ద చెరువులను గుర్తించాలని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ, గృహ నిర్మాణం, గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యక్రమాలపై శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద చెరువులను గుర్తించి వాటిని అందంగా ఆహ్లాదకరంగా రూపొందించాలని అన్నారు. పెద్ద చెరువులు నీటి పరిరక్షణకు ఎంతగానో తోడ్పడతాయని మంత్రి చెప్పారు. వాటి వద్ద వాకింగ్ ట్రాక్లు వంటివి ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎక్కువ ఉపయోగం ఉంటుందని అన్నారు. ఉపాధి హామీ పనుల సుస్థిర ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలన్నారు. జాబ్ కార్డు ఉన్న వేతనదారులు అందరికి ఇ – కెవైసీ పూర్తి చేయలని అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఉపాధి హామీ గొప్ప వరమని పేర్కొన్నారు మెటీరియల్ కాంపోనెంటు ఎక్కువగా జనరేట్ చేయడానికి ప్రయత్నించాలని తద్వారా జిల్లాలో మౌలిక సదుపాయాలను కల్పించుటకు అవసరమగు నిధులు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఉపాధి హామీ కింద కొబ్బరి, కాయగూరలు వంటి పంటలను ప్రోత్సహించడం జరుగుతుందని, అయితే వాటిలో ఏది రైతులకు ఎక్కువ లాభదాయకత ఉందో విశ్లేషించాలని ఆదేశించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల ద్వారా వివిధ క్లస్టర్లను ఏర్పాటు చేయించడానికి చర్యలు తీసుకుంటున్నామని, అవసరమగు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. గుంటూరు జిల్లా పచ్చళ్ళ తయారీకి ప్రసిద్ధి చెందిందని, అందుకుగాను కొన్ని ఉత్తమ స్వయం సహాయక సంఘాలను క్లస్టర్ గా ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున పచ్చళ్ళు తయారు చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఉత్తమ పనితీరు కనబరిచే స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహకాలు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి హామీ, పంట పొలాల్లో గుంటలు, వివిధ పథకాల క్రింద క్లస్టర్ల ఏర్పాటు తదితర అంశాలను గురించి ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని చెప్పారు. అవగాహన కల్పించుటకు డిజిటల్ వాహనాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గృహ నిర్మాణానికి ప్రతి లేఅవుట్లో చేపట్టాల్సిన అవసరాలు గుర్తించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా జిల్లాలో చేపడుతున్న పనుల వివరాలను తెలిపారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్ మాట్లాడుతూ జిల్లాలో 15 మండలాల్లో 234 గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ కార్యక్రమాన్నిఅమలుచేస్తున్నామన్నారు. 31 లక్షల పని దినాలను కల్పించడం జరిగిందని చెప్పారు. అమృత్ సరోవర్ మొదటి దశలో 74 చెరువులను ప్రారంభించి పూర్తి చేశామని, రెండవ దశలో 25 చెరువులను మంజూరు చేశామని రెండు ఇప్పటికి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1,40,000 జాబు కార్డుదారులకు ఇ – కేవైసీ పూర్తి చేశామని తెలిపారు. 1498 పంట గుంతలను మంజూరు చేయగా ఇప్పటి వరకు 242 పూర్తి చేశామని ఆయన చెప్పారు. రైతులు పంట కుంటలు ఏర్పాటుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందని వివరించారు. ప్రతిపాడు నియోజకవర్గంలో ఉప్పు నీరు వస్తుందని అటువంటి ప్రాంతాల్లో పంట కుంటలు ఏర్పాటు చేయడం వలన మంచినీరు వచ్చుటకు అవకాశాలు ఎక్కువగా ఉంటుందని దీన్ని ప్రజలు గమనించాలని కోరారు. జిల్లాలో



ఏడు శాతం మాత్రమే పచ్చదనం ఉందని ఇందుకుగాను పెద్ద ఎత్తున మొక్కలు నాటుటకు చర్యలు చేపట్టామని తెలిపారు. కాలువ గట్ల మీద ఎక్కువగా మొక్కలు నాటడానికి అవకాశాలుఉన్నాయనిచెప్పారు ఉద్యానవన పంటల కింద 278 ఎకరాల్లో మొక్కలు నాటామని, 24 ఎకరాల్లో పశు దానా వేయడం జరిగిందని, 38 ఎకరాల మేర దారి పొడవునా మొక్కలు నాటడం జరిగిందని చెప్పారు. డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఉత్తమ స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని, కొన్ని సంఘాలు ఏడాదికి కోటి రూపాయలు పైగా టర్నోవర్ కలిగి ఉన్నాయని వివరించారు. క్లస్టర్ల క్రింద వివిధ ప్రాజెక్టులకు డిపిఆర్ లను సమర్పించామని తెలిపారు. గృహ నిర్మాణ సంస్థ అధికారి జిల్లాలో గృహ నిర్మాణాల వివరాలను తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ సి.పి.రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి తదితరులు పాల్గొన్నారు.

# అందుల క్రికెట్ వరల్డ్ ఛాంపియన్ అజయ్ కుమార్ కి సత్కారం

✦ పట్టణంలో ఉత్సాహం గా సాగిన ర్యాలీ
✦ ర్యాలీలో పాల్గొని సత్కరించిన ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు

**నరసరావుపేట నవంబర్ 08 (లక్ష్యం న్యూస్)::**
భారత అంధుల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, ప్రపంచ నెంబర్ వన్ ఆల్‌రౌండర్ ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి ని సత్కరించే కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. లూథరన్ అంధుల ఉన్నత పాఠశాల పూర్వ, ప్రస్తుత విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నరసరావుపేట ఎమ్మెల్యే కార్యాలయం నుంచి లూథరన్ అంధుల ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ ఎంతో ఉత్సాహం గా సాగింది. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ర్యాలీ లో పాల్గొన్నారు. భారతదేశానికి అంధుల క్రికెట్ ప్రపంచ కప్‌లను మూడుసార్లు (2012, 2017 టీ20 వరల్డ్ కప్‌లుబీ 2018 ఓడీఐ వరల్డ్ కప్) అందించి, 2023లో అర్జున అవార్డు అందుకున్న అజయ్‌ను సత్కరించారు. 2002లో ఈ పాఠశాలలో చేరి విద్యాభ్యాసం పూర్తి చేసిన అజయ్,అక్కడే క్రికెట్ ప్రతిభను ఆవిష్కరించుకుని జాతీయ స్థాయికి ఎదిగారు బీ2 కేటగిరీ (పాక్షిక దృష్టి లోపం)లో ఆడుతూ 2016 నుంచి కెప్టెన్‌గా భారత్‌ను విజయాల బాట పట్టించారు. 21



అంతర్జాతీయ టోర్నీల్లో ఆడి 16 మ్యాన్ ఆఫ్ ద సిరీస్, 15 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలు, 213 వికెట్లు సాధించిన ఘనత అజయ్‌కుమార్ రెడ్డి కి దక్కుతుంది. సత్కార కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ మన పల్నాడు ముద్దుబిడ్డ అజయ్ కుమార్ రెడ్డి అంధుల క్రికెట్ చరిత్రలో సువర్ణ అధ్యాయం సృష్టించారు. ఆయన విజయాలు దివ్యాంగులకు స్ఫూర్తి. ఈ సత్కారం ఆయన సేవలకు చిరస్థాయిగా నిలుస్తుంది" అని కొనియాడారు. లూథరన్ అంధుల ఉన్నత పాఠశాల పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం,



ఉపాధ్యాయులు, విద్యార్థులు అజయ్‌ను ఘనంగా అభినందించారు. అజయ్ మాట్లాడుతూ "నా విద్యాభ్యాసాని కి ఆలవాలమైన ఈ పాఠశాల, నరసరావుపేట ప్రజలు నాకు ఎప్పటికీ మరచిపోలేని బలం. అర్జున అవార్డు, ప్రపంచ కప్‌లు అందరి సహకారంతోనే సాధ్యమయ్యాయి" అని భావోద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, స్థానిక ఉమ్మడి కూటమి ప్రతినిధులు, దివ్యాంగ క్రీడాకారులు పాల్గొని అజయ్‌ను అభినందించారు. అంధుల క్రికెట్‌ను ప్రోత్సహించాలని, దివ్యాంగులకు మరిన్ని అవకాశాలు కల్పించాలని సూచించారు.

# ప్రజా సమస్యల జవాబుదారీ వేదిక ప్రజా దర్బార్





● అధికారుల స్పందనలో అలసత్వం వద్దు..!
● ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**వెల్దుర్తి : నవంబర్ 08 శనివారం ( లక్ష్యం న్యూస్ )**
ప్రజా సమస్యలకు జవాబుదారీ వేదిక ప్రజా దర్బార్ అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శనివారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మీడియా మాట్లాడుతూ.., అనేక సమస్యపై ప్రజలు ప్రభుత్వ కార్యాలయం మెట్లెక్కుతుంటే.., అవి అక్కడ సత్వర పరిష్కారం లభించకుంటేనే, ఎమ్మెల్యే ఇంటి గడప తొక్కాల్సిన పరిస్థితి వస్తోందని వివరించారు. సమస్య ప్రథమిక దశలోనే స్థానిక అధికారులు పరిష్కరిస్తే.., ప్రజాప్రతినిధుల వద్ద క్యూ కట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రజాదర్బార్ లో ప్రజలిచ్చే ప్రతి సమస్యకు పరష్కారం లభిస్తోందని వెల్లడించారు.

**ప్రజాదర్బార్ కు 56 అర్జీలు**

ఎమ్మెల్యే జూలకంటి అధ్యక్షతన నిర్వహించిన ఈ ప్రజా దర్బార్ లో వివిధ సమస్యలపై ప్రజలు 56 అర్జీలు అందించారు. వీటిల్లో దాదాపు ఎక్కువ శాతం వైసీపీ హయంలో జరిగిన భూకబ్జాలు, భూ మాఫియా, స్థల వివాదాలు, కొత్త పింఛన్లు అందించాలని, చీట్ చేసి రౌడీయిజం చేస్తున్న వారిపై ఫిర్యాదు వంటి పలు అంశాలపై కక్షిదారులు అర్జీల రూపంలో ఫిర్యాదులు అందించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పరిష్కరానికి సంబంధిత అధికారులకు సూచించారు. తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళీ, మాచర్ల తహశీల్దార్ కిరణ్ కుమార్, వెల్దుర్తి ఎస్సై సమందర్ వలి, వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మధు, టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్, టీడీపీ సీనియర్ నాయకులు జూలకంటి చిరంజీవి రెడ్డి, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, కేశిరెడ్డి హనిమిరెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఉన్నతికి సంక్షేమమే ఊతం

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**విజయపురి సౌత్ : నవంబర్ 08 శనివారం ( లక్ష్యం న్యూస్ )**
మత్స్యకారుల ఉన్నతికి కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండల పరిధిలో అనుపు వద్ద ఉన్న కృష్ణా జలాల్లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో 6.20 లక్షల చేప పిల్లలను ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి, గురజాల ఆర్డీవో మురళీ, మత్స్యశాఖ డీ.ఎఫ్.వో సంజీవ్ రావు విడిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైసీపీ హయంలో మత్స్యకార సంక్షేమాన్ని గాలికొదిలేసి, దాదాపు 11 రకాల సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనుడు జగన్ రెడ్డి అని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో వేట నిషేదం సమయంలో అందిస్తున్న రూ. 10 వేల సాయాన్ని రూ. 20 వేలకు పెంచి, కూటమి ప్రభుత్వం అందిస్తోందని చెప్పుకొచ్చారు. అలానే హై ఫ్రీక్వెన్సీ సెట్లు, జీపీఎస్, గిల్‌సెట్లు, ఫిష్ ఫైండర్స్, వలలు, తెప్పలు, ఐస్‌బాక్స్‌లు, ద్విచక్ర వాహనాలు, లగేజీ వాహనాలను 90శాతం రాయితీపై అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిరణ్ కుమార్, ఎస్సై అశోక్, మత్స్యశాఖ ఇన్స్‌ఫెక్టర్ లు శ్రీనివాసరావు, పిల్లి వెంకట్రావు, మత్స్యకార సంఘం అధ్యక్షుడు అప్పలరాజు, సభ్యులు దేవుడు, నర్సింహులు, సింహాద్రి, భూలోక్, టీడీపీ మండల అధ్యక్షుడు వీరాస్వామి యాదర్, నాయకులు శేర్రెడ్డి గోపిరెడ్డి, కోటయ్య, వెంకటేశ్వర్లు, వీరస్వామి, స్వామీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాదరావు



**08-11-2025 వెల్దుర్తి లక్ష్యం న్యూస్**
పల్నాడు జిల్లా కలెక్టర్ ది.09-09-2025 న కుక్కమూడి ప్రసాద్ రావును పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా ఎంపిక చేసి ఆర్డర్ కాపీ అందజేశారు చేశారు. ఈ సందర్భంగా శనివారం మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డిని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం వెల్దుర్తి లోని మాచర్ల శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయం నందు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పల్నాడు జిల్లా కలెక్టర్ ఎంపిక చేసిన ఆర్డర్ కాపీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కుక్కమూడి ప్రసాదరావును అభినందించి ఎస్సీ ఎస్టీలకు మంచి సేవలు అందించి అందరి మన్ననలు పొందాలని ఆయన అన్నారు. కుక్కమూడి ప్రసాదరావు మాట్లాడుతూ ఈ పదవి నాకు రావడానికి కృషిచేసిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి,పల్నాడు జిల్లా కలెక్టర్,పల్నాడు జిల్లా డిఆర్ఓ కు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని,ఈ పదవి రావడం చాలా సంతోషంగా ఉందని, గత 18 సంవత్సరములుగా ఎస్సీ ఎస్టీ సమస్యలపై సమాజంలో పనిచేసిన అనుభవ ఉందని ఈ పదవి నాపై మరింత బాధ్యతను పెంచిందని నాకు ఇచ్చిన ఈ పదవికి నా వంతు న్యాయం చేస్తానని, ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల శక్తి వంచన లేకుండా పనిచేస్తూ వారి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.
అనంతరం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి,మాదిగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజ బోయిన మల్లేశ్వరి మధు యాదవ్ లను కలిసి ధన్యవాదాలు తెలిపారు. వారు ప్రసాదరావును అభినందించారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముటుకూరు ఎస్సీ నాయకులు మాచర్ల యోహాను,మాచర్లజి చిన ఆంధ్రయ్య (బూత్ ఇంచార్జ్),కుక్కమూడీ మరియదాసు ముటుకూరు జడ్పీ హైస్కూల్ చైర్మన్,మాచర్ల ఇశ్రాయేలు, కుక్కమూడి ఏసోబు, కుక్కమూడి ప్రదీప్ కుమార్, కుక్కమూడి మనోజ్ కుమార్, మాచర్ల లూకయ్య, ప్రజా సంఘాల నాయకులు, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు, రజక వృత్తిదారుల సంఘం డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో కార్యకర్తలకు ఆర్థిక భరోసా సభ్యత్వ బీమా







**వెల్దుర్తి : నవంబర్ 08 శనివారం (లక్ష్యం న్యూస్)**
టీడీపీ కార్యకర్తల కష్టకాలంలో ఆర్థిక భరోసాను ప్రమాద బీమా రూపంలో అధిష్టానం అందిస్తోందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గుర్తుచేశారు. నియోజకవర్గ పరిధిలో రూ.100 సభ్యత్వలం తీసుకుని వివిధ రకాల ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు కార్యకర్తల కుటుంబాలకు స్థానిక క్యాంపు కార్యాలయంలో రూ. 5 లక్షల నగదు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. బీమా చెక్కులను అందుకున్న వారిలో మాచర్ల కు చెందిన టీడీపీ కార్యకర్త మావిళ్ల ఆంజనేయులు ప్రమాదం మృతి చెందగా ఆయన భార్య సాగరు, వెల్దుర్తి మండలం, శిరిగిరిపాడుకు చెందిన కోలా శ్రీనివాసరావు ప్రమాదంలో మృతి చెందగా భార్య నాగమణి, రెంటచింతల మండలం, గోలి గ్రామానికి చెందిన మాచవరపు నాగేశ్వరరావు మృతి చెందగా భార్య యేసమ్మ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, టీడీపీ యువనాయకులు తోట వీరాంజినేయులు, లోయపల్లి హనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.